విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, శుక్రవారం 10,నవంబర్ 2023

కరువు సహాయక చర్యలు చేపట్టడంలో ప్రభుత్వం వైఫల్యం

ఉరవకొండ లో

శింగనమల లో

బుక్కరాయసముద్రం లో

డి.హీరేహాళ్ లో

శింగనమల లో

కణేకల్లు లో

రాప్తాడు లో

▶▶రైతుల ద్రోహి సీఎం జగన్ ... మూకట్లలో గంజి తాగి నిరసన

▶▶సీపీఐ జిల్లా కార్యదర్శి సి.జాఫర్

విశాలాంధ్ర-ఉరవకొండ: అనంతపురం జిల్లాలో తీవ్రమైన కరువు పరిస్థితులు నెలకొన్నప్పటికీ సహాయక చర్యలను చేపట్టడంలో రాష్ట్ర ప్రభుత్వం ఘోరంగా విఫలం చెందిందని,రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రైతుల ద్రోహిగా మిగిలిపోయారని అనంతపురం జిల్లా సిపిఐ పార్టీ కార్యదర్శి సి. జాఫర్ అన్నారు. గురువారం ఉరవకొండ పట్టణంలోని పాత బస్టాండ్ ఆవరణలో మోకాళ్లపై కూర్చుని మూకట్లలో గంజి తాగి నిరసన వ్యక్తం చేశారు. రైతు సంఘం ఉరవకొండ నియోజకవర్గ కార్యదర్శి కురగుంట మనోహర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా కార్యదర్శి సి జాఫర్ మాట్లాడుతూ ఈ ఏడాది వర్షాలు లేక పంటలు పూర్తిగా ఎండిపోయాయి అన్నారు, దీనివల్ల రైతులకు లక్షలాది రూపాయల పంట నష్టం జరిగిందన్నారు, జిల్లాలో 31 మండలాల్లో పూర్తిగా కరువు ఏర్పడిందన్నారు, ఉరవకొండ నియోజకవర్గంలో ఖరీఫ్, రబీ సీజన్లో రైతులు సాగుచేసిన వేరుశనగ, పప్పు శనగ, కంది, పత్తి తదితర పంటలు పూర్తిగా దిగుబడిని కోల్పోయాయన్నారు. మరోపక్క హెచ్ ఎల్ సి,హంద్రీనీవా, జీబిసి కాలువల కింద దాదాపు 40 వేల ఎకరాలలో పంటలు సాగుచేసిన రైతులకు పంట పూర్తి అయ్యే వరకు నీరు వస్తాయా లేదా అన్న అనుమానాల్లో రైతులు ఉన్నారని అన్నారు. వరుస కరువుల వల్ల అప్పులు పెరిగిపోయి కుటుంబ పోషణ కూడా భారమై అనేకమంది రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు అన్నారు, గ్రామాల్లో పశువులకు కూడా పశుగ్రాసం దొరకని పరిస్థితి ఏర్పడిందన్నారు, అనేక గ్రామాల్లో తాగునీరు కూడా సమస్య వస్తుందన్నారు, రైతులు వ్యవసాయ పనులు లేక ఇతర ప్రాంతాలకు వలసలు వెళ్తున్నారు, జిల్లాలో ఇంత తీవ్రంగా కరువు పరిస్థితులు ఉంటే ప్రభుత్వం నుండి ఎలాంటి సహాయ సహకారాలు అందించలేదన్నారు,కరువు మండలాలుగా ప్రకటించి చేతులు దులుపుకున్నారే తప్ప రైతాంగాన్ని ఆదుకోవడానికి ఎలాంటి చర్యలు చేపట్టలేదు అన్నారు, రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పుట్టపర్తికి వచ్చి కరువు రైతులకు ఎలాంటి హామీ ఇవ్వకుండా మోసం చేశారన్నారు. రైతు భరోసా డబ్బులు కూడా విడదలవారి గా వేస్తున్నారు అన్నారు. జిల్లాలోని అన్ని మండలాలను కరువు మండలాలుగా ప్రకటించాలన్నారు, రైతాంగాన్ని ఆదుకోవడానికి వెంటనే ఆహార పంటలకు ఎకరాకు 25 వేల రూపాయలు, అగ్రికల్చర్ పంటలకు ఎకరాకు 50 వేల రూపాయలు, హార్టికల్చర్ పంటలకు ఎకరాకు లక్ష రూపాయలు నష్టపరిహారం ఇవ్వాలని, అన్ని రకాల రుణాలను రద్దు చేయాలని, కరువు సహాయక చర్యలు చేపట్టి గ్రామాలలో ఉపాధి పనులు కల్పించాలని, వర్షాలు లేక పంటలు వేయని వారికి ఎకరాకు 15000 రూపాయలు నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. భారత కమ్యూనిస్టు పార్టీ ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో ఈనెల 14,15వ తేదీలలో తాసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. అప్పటికి కూడా ప్రభుత్వం స్పందించకపోతే రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ ఆధ్వర్యంలో రాష్ట్ర బంద్ కు కూడా పిలుపు ఇవ్వడం జరుగుతుందని ఆయన తెలిపారు. రైతులకు గంజి పోసి నిరసన తెలిపిన సిపిఐ జిల్లా కార్యదర్శి...జిల్లాలో నెలకొన్న తీవ్రమైన కరువు పరిస్థితులను ప్రభుత్వానికి తెలియజేయడానికి సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి జాఫర్ ఆధ్వర్యంలో ఉరవకొండ పట్టణంలో గురువారం రైతులకు గంజి పోసి ప్రభుత్వానికి తన నిరసనను తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ నియోజకవర్గ కార్యదర్శి జే మల్లికార్జున, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి చెన్నారాయుడు, ఉరవకొండ కార్యదర్శి తలారి మల్లికార్జున, పార్టీ నాయకులు సుల్తాన్,రమేష్, మహిళా సంఘం నాయకురాలు వన్నూరమ్మ,సంజమ్మ, తోపుడు బండ్ల నాయకులు, చక్రధర్ గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

శింగనమల: జిల్లా వ్యాప్తంగా పంటలు పెట్టి నష్టపోయిన రైతాంగాన్ని ప్రభుత్వం పూర్తిగా ఆదుకోవాలని, సిపిఐ రైతు సంఘం ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా గ్రామ సచివాలయాల దగ్గర ఆందోళన పిలుపులో భాగంగా అనంతపురం రూరల్ మండలం కందుకూరు గ్రామ సచివాలయం దగ్గర సిపిఐ ఆధ్వర్యంలో గ్రామ కార్యదర్శి ఎం నల్లప్ప అధ్యక్షతన ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమా న్నుద్దేశించి సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి చిరుతల మల్లికార్జున మాట్లాడుతూ అనంతపురం జిల్లాలో తీవ్ర కరువు పరిస్థితి దాపురించి రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. వరుస కరువులతో అలమటిస్తు న్నటువంటి అనంతపురంజిల్లా రైతాంగాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి అని అన్నారు.లేనిపక్షంలో జిల్లా రైతాంగాన్ని సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాన్ని నిర్వహిస్తామని హెచ్చరించారు, సిపిఐ నాయకులు నాగరాజు, రవీంద్ర,శ్రీరాములు, పుల్లారెడ్డి, రామాంజనేయులు, నగేష్, పోలన్న, బ్రహ్మయ్య, మధు, వంశి, ఉమా మహేష్ పాల్గొన్నారు.

బుక్కరాయసముద్రం : అతి తక్కువ వర్షపాతంతో కరువు వచ్చి కన్నీరు పెడుతున్న రైతన్నకు వెంటనే పంట నష్టపరిహారాన్ని చెల్లించాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పాలెం నారాయణ స్వామి డిమాండ్ చేశారు. గురువారం గోవిందపల్లి పంచాయతీ సచివాలయం ముందు బేటాయించి రైతులకు పంట నష్టపరిహారం, బ్యాంకు రుణాలు మాఫీ చేయాలని నిరసనను వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి కె. మరి స్వామి, సహాయ కార్యదర్శి శ్రీనివాసులు, తిరుపతయ్య, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఆనంద్, రైతు సంఘం నాయకుడు రాము, మండల కార్యవర్గ సభ్యుడు నాగేంద్ర, మధు, మహిళా సమైక్య నాయకులు ఆజ్మీ, రాఘవేంద్ర పాల్గొన్నారు.

డి.హీరేహాళ్: కరువు సమస్యల నుంచి రైతన్నను గట్టి ఎక్కించి అన్ని విధాలుగా కాపాడుకోవాలని సిపిఐ తాలుకా కార్యదర్శి ఎం. నాగార్జున డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలో సిపిఐ, ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో నాయకులు కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు రాయదుర్గం హనుమంతు, జాజరకల్లు రైతు రామాంజనేయులు, నెమకల్లు వన్నూర్స్వామి, మల్లికార్జున తదితరులు సిపిఐ నాయకులు నరసింహులు, వలి భాషా, రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

శింగనమల: మండల వ్యాప్తంగా గతంలో 50 సంవత్సరాల లో లేని కరువు ఈ సంవత్సరం వచ్చిందని, వేసిన ప్రతి పంట ఎండిపోయి రైతులకు లక్షలాది రూపాయలు పంట నష్టం సంభవించిందని, మండలంలో పూర్తిగా కరువు అలముకొని అలమటిస్తున్నారని,ఈ సమయంలో రైతులను, ప్రజల నాదుకోవాలని గురువారం తరిమెల గ్రామ సచివాలయ అధికారికి సిపిఐ శింగనమల మండల కార్యదర్శి తరిమెల రామాంజనేయులు పలు డిమాండ్ల తో కూడిన వినతి పత్రాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో స్వర నాగప్ప, దైవత్వం, నరేష్, బాలిరెడ్డి, దొడ్డెన్న, చంద్రనారాయణ, లక్ష్మీదేవి, కుల్లయప్ప, ముత్యాలు, రామాంజనేయులు, ఆదినారాయణ, తదితరులు పాల్గొన్నారు.

కణేకల్లు: కనేకల్ మండలం వివిధ గ్రామాల రైతులను కరువు సమస్య నుంచి గంజి తాగుతున్న రైతన్నను గట్టి ఎక్కించి అన్ని విధాలుగా ఆదుకోవాలని సిపిఐ డిమాండ్ చేసింది. కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి ఎం. గౌస్ పీరా మండల సహకార దర్శి, సర్మస్వలి, పట్టణ కార్యదర్శి, మా భాష, మాల్యం శాఖ కార్యదర్శి, చందా హుస్సేన్, జీఎం భాష, నారాయణస్వామి, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

రాప్తాడు: గత ఖరీఫ్ సీజన్లో పంటలు సాగు చేసి నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.50వేలు నష్టపరిహారం మంజూరు చేయాలని సంఘం రాప్తాడు నియోజకవర్గ రైతు సంఘం అధ్యక్షులు ఎం..చలపతి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.గురువారం గొందిరెడ్డిపల్లి,బండమీదపల్లి, హంపాపురం, భోగినేపల్లి తదితర గ్రామాల సచివాలయంలో అధికారులకు వినతిపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో హంపాపురం శాఖ కార్యదర్శి సంజీవులు, గొందిరెడ్డిపల్లి మల్లన్న, శేఖర్ బండమీదపల్లి శాఖ కార్యదర్శి ఆదెప్ప,నాగరాజు పాల్గొన్నారు.

నార్పల: నార్పల మండల వ్యాప్తంగా తీవ్ర వర్షాభావ పరిస్థితుల వలన పంటలు సాగుచేసి నష్టపోయిన రైతులందరినీ ఆదుకోవాలని నార్పల సిపిఐ మండల కార్యదర్శి సాకే గంగాధర్ రైతు సంఘం మండల కార్యదర్శి లలితమ్మ, జోసెఫ్ లుపేర్కొన్నారు.నార్పల మండల కేంద్రంలోని సచివాలయం-4 లో గురువారం సిపిఐ, ఏపీ రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో , సుధాకర్, నాగరాజు, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి పెద్దపెద్దయ్య, తిరుపాలు, సంజీవ రాయుడు తదితరులు పాల్గొన్నారు.

తాడిపత్రి: జిల్లాలోని అన్ని మండలాలను కరువు మండలాలుగా ప్రకటించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు టి.రంగయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారము పెద్దపప్పూరు మండలంలోని పెద్దపప్పూరు గ్రామంలో కాలనీలన్నీ తిరుగుతూ రైతులకు, ప్రజలకు కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి ఎ. నాగ రంగయ్య రైతులు పాల్గొన్నారు.

ఆత్మకూరు: ఆత్మకూరు మండలము, కరువు సహాయక చర్యలు టాప్ చేపట్టాలని డిమాండ్ చేస్తూ గురువారం స్థానిక ఆత్మకూరు సచివాలయం, 1 ఆత్మకూరు సచివాలయం 2,ముట్టాల,3 పి,యాలేరు,4 గ్రామ సచివాలయం సీక్రెట్ వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ సనప నీళపాల రామకృష్ణ సిపిఐ మండల సహాయ కార్య దర్శి బండారు శివ వ్యవసాయ కార్మిక సంఘం రాప్తాడు నియోజకవర్గం ఉప అధ్యక్షులు బి రామాంజనేయులు, గోవిందు, నారాయణ, గోపాల్ నాయక్, నాగరాజు నాయక్, శంకరయ్య, మండల సమైక్య నాయకురాలు నల్లమ్మ, పాల్గొన్నారు.

తాడిపత్రి: అనంత కరువు రైతులను తక్షణమే ఆదుకోవాలని రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చెన్నప్ప యాదవ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం పట్టణంలోని సిపిఐ కార్యాలయం వద్ద సిపిఐ పట్టణ కార్యదర్శి చిరంజీవి యాదవ్ ఆధ్వర్యంలో రైతు సంఘం మండల నూతన కమిటీ సమావేశము ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథులుగా రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి డి.చిన్నప్ప యాదవ్ ఉపాధ్యక్షులు వెంకట్ రాముడు, శివారెడ్డి, పాల్గొన్నారు.సిపిఐ నాయకులు శ్రీనివాసులు యాదవ్ రజక వృత్తిదారుల సమైక్య సంఘం పట్టణ అధ్యక్షుడు శ్రీరాములు పాల్గొన్నారు.

గుంతకల్లు: రాష్ట్ర సిపిఐ పార్టీ ,ఆంధ్ర ప్రదేశ్ రైతు సంఘం పిలుపుమేరకు వైటి చెరువు లోని సచివాలయం ముందు కరువు సహాయక చర్యలు చేపట్టాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం, సిపిఐ మండల పార్టీ నాయకులు కరువు సహాయక చర్యలు చేపట్టాలని గంజి తాగుతూ నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి సిపిఐ మండల కార్యదర్శి రాము రాయల్, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం నియోజకవర్గ కార్యదర్శి రామాంజనేయులు అధ్యక్షతన. ముఖ్య అతిథులుగా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు బి. గోవింద్, సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి వీరభద్ర స్వామి, నియోజకవర్గ సహాయ కార్యదర్శి రమేష్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గుంతకల్లు మండల రైతు సంఘం అధ్యక్షుడు ఉమర్ భాష, రైతు సంఘం నియోజకవర్గ ఉపాధ్యక్షుడు జిలకర భాస్కర్, నియోజకవర్గ రైతు సంఘం నాయకులు రాజు, మొదలగు రాష్ట్ర సమితి సభ్యులు మురళీకృష్ణ, ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి వెంకట్ నాయక్, సిపిఐ పార్టీ గ్రామాల శాఖ కార్యదర్శులు జి. కొట్టాల సూర్యనారాయణ, ధోనిముక్కల గురు స్వామి, కసాపురం నాగరాజు, వైటి చెరువు శాఖ కార్యదర్శి వెంకటేష్, పాత కొత్త చెరువు పెద్దయ్య, నక్కన దొడ్డి రమేష్, రైతులు చిన్న రాయుడు, భాష, చెన్నకేశవులు, హమాలీలు వై టీచర్ గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

తాడిపత్రి లో

ఆత్మకూరు లో

తాడిపత్రి లో

గుంతకల్లు లో

సీసీ రోడ్లు ఏర్పాటు చేయండి

విశాలాంధ్ర - కూడేరు : మండల కేంద్రంలోని విఘ్నేశ్వర కాలనీలో సిసి రోడ్లు ఏర్పాటు చేయాలని సిపిఐ జిల్లా కమిటీ సభ్యులు రమణ డిమాండ్ చేశారు. గురువారం ఆయన విఘ్నేశ్వర కాలనీలో మట్టి రోడ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలనీలో సిసి రోడ్లు లేక వర్షాలు పడినప్పుడు నీరు నిల్వ ఉండి దోమలు అభివృద్ధి చెందుతున్నాయి అన్నారు దీంతో ప్రజలు రోగాల బారిన పడుతున్నారు. అంతే కాక. కాలనీలో వర్షం వచ్చినప్పుడు ముసలి వాళ్ళు పిల్లలు జారిపడుతున్నారు. దాదాపు 20 సంవత్సరాలుగా కాలనీ నిర్మించినప్పటికీ. ఇంతవరకు పాలకులు కాలనీ గురించి పట్టించుకోవడం లేదన్నారు వెంటనే కాలనీ నందు సిసి రోడ్లు ఏర్పాటు చేసి. కాలనీవాసులకు న్యాయం చేయాలని వారు కోరారు.

సూర్య ప్రకాష్ మృతికి నివాళులు

విశాలాంధ్ర - అనంతపురం రూరల్: ధర్మవరం మండలం ఉప్పునేసిన పల్లి గ్రామానికి చెందిన రిటైర్డ్ డిప్యూటీ కలెక్టర్ సూర్యప్రకాష్ ఈనెల 7న గుండె పోటుతో మృతి చెందడం అత్యంత బాధాకరమని అనంతపురం మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్ చౌదరి ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లాలో ప్రభుత్వ ఉద్యోగిగా పలు హోదాలలో పనిచేశారని...చివరగా డిప్యూటేషన్ పైఏపీ సూక్ష్మ సాగునీటి పథక ప్రాజెక్టు అధికారిగా పనిచేసి పదవీ విరమణ పొందారన్నారు. గురువారం ఉప్పునేసినపల్లి గ్రామానికి వెళ్లి, ఆయన మృతదేహానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.

టీకాలపై అపోహలు వద్దు

విశాలాంధ్ర - అనంతపురం వైద్యం: చిన్నపిల్లల్లో టీకాలు (వ్యాక్సిన్లు) చాల కీలకమైన పాత్ర వహిస్తాయి. రోగనిరోధక శక్తి పెంచడానికి ఈ టీకాలు చాలా ఉపయోగపడుతాయి కిమ్స్ సవేరా చిన్నపిల్లల వైద్యులు ఏ. మహేష్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. స్థానికంగా ప్రజల్లో అవగాహన లేకపోవడం వల్ల ఈ టీకాల మీద ప్రజల్లో అనేక అపోహాలు ఉన్నాయన్నారు.. టీకాలు వేయడం ద్వారా చిన్నపిల్లలు బలహీనపడుతారు, వ్యాధులు వ్యాప్తి చెందుతాయనే అనుమానాలు ఉన్నాయి అన్నారు.. టీకాలు వేయడం ద్వారా చిన్న పిల్లలు ఆరోగ్యంగా ఉంటారు అని పేర్కొన్నారు. పోలియో, ఇతర అంటు వ్యాధులు వ్యాప్తి చెందకుండా ఉంటాయి అని తెలిపారు. ప్రజల్లో ఈ టీకాల గురించి అవగాహన పెంచడానికి ప్రతి సంవత్సరం నవంబర్ 10వ తేదీన వరల్డ్ ఇమ్యునైజేషన్ డే ని నిర్వహిస్తామన్నారు. ఈ రోజున ప్రపంచ వ్యాప్తంగా వివిధ దేశాల్లో ప్రజలకు టీకాల మీద అవగాహన పెంచడానికి వివిధ కార్యక్రమాలు చేపడతారన్నారు.

దోమల నివారణకు పాగింగ్

విశాలాంధ్ర-ఉరవకొండ: ఉవకొండ నియోజకవర్గం విడపనకల్ ఉరవకొండ మండలం పొలికి గ్రామంలో గురువారం సర్పంచ్ బోయ నాగమ్మ పర్యవేక్షణలో వైద్య ఆరోగ్య సిబ్బంది దోమల నివారణకు పాగింగ్ చేపట్టారు.ముఖ్యంగా గ్రామంలో సీజనల్ వ్యాధులు డెంగ్యూ, టైఫాయిడ్,విషపు జ్వరాలు ప్రబలకుండా ముందస్తు చర్యలలో భాగంగా గ్రామంలో పలు కాలనీలలో బ్లీచింగ్ పౌడర్ చల్లడంతో పాటు పాగింగ్ చేపట్టారు. ఈ కార్యక్రమంలో మలేరియా సభ్యులు అధికారి కోదండరామిరెడ్డి, వైద్య సిబ్బంది,ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

జగన్‌తోనే అభివృద్ధి సాధ్యం

విశాలాంధ్ర - డి.హీరేహాళ్ : రాష్ట్ర అభివృద్ధి ముఖ్యమంత్రి జగన్ తోనే సాధ్యమౌతుందని మండల కన్వీనర్ వన్నూరుస్వామి పేర్కొన్నారు. గురువారం మండల కేంద్రంలోని సచివాలయం-1లో నూవే మా నమ్మకం జగన్ అనే కార్యక్రమాన్ని వైయస్ఆర్‌సిపి జెండా ఆవిష్కరించి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ గత నాల్గున్నర సంవత్సరాల్లోనే ఎంతో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రవేశపెట్టి వాటిని అమలు చేశారన్నారు. వైకాపా ప్రభుత్వంలో రైతులకు పంటల బీమా, ఇన్‌పుట్‌సబ్సిడి, వైయస్ఆర్ చేయూత, ఆరోగ్యశ్రీ, వసతి దీవెన, అమ్మఒడి తదితర పథకాలను ప్రవేశపెట్టి వాటిని అందించారన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్‌యార్డు ఛైర్మెన్ బోజరాజునాయక్, సింగాడి జగదీష్, మైనార్టీ నాయకులు రహంతుల్లా, వైయస్ఆర్‌సిపి జిల్లా ఉపాధ్యక్షులు రాళ్ల తిమ్మారెడ్డి, సర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి, ఓబుళాపురం మల్లికార్జున, ఎస్.లక్ష్మి, సింగాడి మంజు, కరడి మల్లికార్జున, జాజరకల్లు వెంకటేష్‌రెడ్డి, పులకుర్తి చంద్ర, నాగలాపురం గన్నిగౌడ, గొల్ల సురేష్, శంకరప్ప, శివకుమార్, ఎర్రిస్వామి, వన్నూరుస్వామి, ఎంపిడిఓ బాస్కర్‌బాబు, ఈఓపిఆర్డీ బలరామ్, పంచాయితీ కార్యదర్శి వెంకటరమణ, మహిళా పోలీస్ స్వేత, బళ్లారి లింగప్ప ,గౌవిసిద్ద కార్యకర్తలు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు విద్యార్థులు ఎంపిక

విశాలాంధ్ర - జెఎన్టియు ఏ : స్కూల్ గేమ్స్ సెలక్షన్లో గురువారం త్రోబాల్ గేమ్ న్యూటన్ బాయ్స్ స్కూల్ లో యు 17 బాలురు, బాలికలు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు అనంతపురం జిల్లా ఎస్‌జి ఎఫ్ సెక్రెటరీ బి.సుగుణమ్మ ,జిల్లా ఎస్ జి ఎఫ్ సెక్రెటరీ అంజన్న , జిల్లా కోఆర్డినేటర్ నాగరాజు తెలిపారు. ఎంపికైన క్రీడా కారులు షేక్షావలి, కిరణ్ కుమార్, సాయిరాం రెడ్డి, జ్యోతి స్వరూప్, రాజేష్, ప్రవీణ్ ,శశి, తరుణ్ ,మనోజ్, తర్మయేశ్రీ, ధీరజ్, దివ్య ,కల్పన ,నవ్య శ్రీ ,భవ్యశ్రీ, నవ్యశ్రీ ,వైష్ణవి ,మల్లేశ్వరి, అంకిత, బ్రాహ్మణి, తనుశ్రీ, స్పందన,సుచిత్ర రాష్ట్రస్థాయి పోటీలో పాల్గొన్నాను. ఈ కార్యక్రమంలో వేణుగోపాల్, చల్లా ఓబులేసు,కోటప్ప, శకుంతల పాల్గొన్నారు .

బాల్య వివాహాన్ని అడ్డుకున్న పోలీసులు

ఇరు వైపుల తల్లి తండ్రులపై కేసు నమోదు

విశాలాంధ్ర - బుక్కరాయసముద్రం : బుక్కరాయసముద్రం పోలీసులు, ఇతర విభాగాలతో కలిసి బాల్య వివాహాన్ని ఆపారు. మైనర్లకు పెళ్లి చేసేందుకు సిద్ధమైన ఇరువైపుల తల్లిదండ్రులపై కేసు నమోదు చేశామని బుక్కరాయ సముద్రం సి.ఐ నాగార్జున రెడ్డి తెలిపారు. గోవిందంపల్లి పంచాయతీ పరిధిలోని ఓ కాలనీలో బాలుడు(17 సం.), బాలిక (13 సం.) కు వారి ఇంటి ముందే బుధవారం పెళ్లి చేస్తున్నట్లు తమకు సమాచారం అందిందన్నారు. అనంతపురం రూరల్ డీఎస్పీ బి.వి శివారెడ్డి ఆదేశాల మేరకు తాను, ఎస్సై శ్రీనివాస్ మరియు సిబ్బంది బాల్య వివాహం జరుగుతున్న కాలనీకి వెళ్లి అడ్డుకున్నారు. మైనర్ల వయస్సు నిర్ధారణ చేసుకున్నాక ఇరువైపుల తల్లిదండ్రులపై కేసు నమోదు చేశామని సి.ఐ చెప్పారు. జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి , జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ చొరవతో తదుపరి చర్యలలో భాగంగా ఆ బాలికను ఆరవ తరగతి చేర్పించారు. అనంతపురం రూరల్ డీఎస్పీ ఆ బాలికకు ప్రవేశ పత్రం అందజేశారు. బాలుడిని కూడా ఏదైనా విద్యా సంస్థలో చేర్పించాలనే ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలిపారు.

పారామెడికల్ కోర్సులకు దరఖాస్తు చేసుకోండి

విశాలాంధ్ర-అనంతపురం వైద్యం : జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ పరిధి లో వుండబడే ప్రవేట్ పారామెడికల్ కళాశాలల నందు మొదటి విడత కౌన్సెలింగ్ ముగిసిన తరువాత కూడా ఖాళీగ ఉన్న వివిధ పారామెడికల్ కోర్స్ లను భర్తీ చేయుటకు. దరఖాస్తులు కోరబడు చున్నవి ఈ నెల 13 వ తేదీ 5 గంటలు వరకు.జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ కార్యాలయం నందు దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని. దరఖాస్తు పారం లు. వెబ్సైటు : ఏపీ ఎస్ హెచ్ పి సి.కో.ఇన్ / ఏపీపీఎంటి .కో .ఇన్ నందు. పొందవచ్చని జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి ఒక ప్రకటనలో తెలిపారు.

సీఎం సహాయ నిధి చెక్కులు పంపిణీ

విశాలాంధ్ర-రాప్తాడు: సీఎం సహాయనిధి నుంచి మంజూరైన చెక్కును ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి గురువారం బాధితుని కుటుంబ సభ్యులకు పంపిణీ చేశారు. మండలంలోని మరూరు గ్రామానికి చెందిన కొండపల్లి వెంకట్రాముడు గత రెండేళ్ల క్రితం వైయస్సార్ జిల్లాలోని పులివెందులకు ద్విచక్ర వాహనంలో వెళ్తూ రోడ్డు ప్రమాదానికి గురై తీవ్రంగా గాయపడ్డాడు. అప్పట్లో బాధితుడు వైద్య చికిత్సల కోసం దాదాపుగా రూ.15 లక్షల ఖర్చు పెట్టినా కూడా ప్రస్తుతం కొండపల్లి వెంకట రాముడు మంచానికే పరిమితమయ్యాడు. జిల్లాలోని కళ్యాణదుర్గం పర్యటనకు విచ్చేసిన సీఎం జగన్మోహన్ రెడ్డిని బాధితులు భార్య అలివేలమ్మ కుమారుడు అనిల్ ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకున్నారు. బాధితులకు రూ. 4,80,000 మంజూరు కావడంతో గురువారం ఎమ్మెల్యే తన నివాసంలో బాధితుని కుటుంబ సభ్యులకు చెక్కును పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు మాచిరెడ్డి చెన్నారెడ్డి, సాకే వెంకటేష్, ధనుంజయ యాదవ్ అక్కులప్ప తదితరులు పాల్గొన్నారు.

వైసీపీని ఇంటికి పంపుదాం

మాజీ మంత్రి పరిటాల సునీత

విశాలాంధ్ర - చెన్నేకొత్తపల్లి : గడిచిన నాలుగున్నరేళ్లుగా ప్రజా సమస్యలపై దృష్టి సారించని వైసీపీ ప్రభుత్వాన్ని.. శాశ్వతంగా ఇంటికి పంపుదామని మాజీ మంత్రి పరిటాల సునీత పిలుపునిచ్చారు. గురువారం చెన్నేకొత్తపల్లి మండల కేంద్రంలోని బీసీ కాలనీలో బాబు ష్యూరిటీ-భవిష్యత్ కు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానిక నాయకులు, కార్యకర్తలతో కలసి టీడీపీ మ్యానిఫెస్టో కరపత్రాలను ఇంటింటికీ వెళ్లి అందజేశారు. అలాగే ఏ ఇంట్లో ఎంత మందికి పథకాలు అందుతాయి. ఏడాదిలో ఎంత లబ్ది చేకూరుతుంది.. ఐదేళ్లకు ఎంత వస్తుందన్నది వివరించారు. గతంలో ఎప్పుడూ లేని ఆరు అద్భుతమైన పథకాలను టీడీపీ అందిస్తుందని ప్రజలతో అన్నారు. ఈ ప్రభుత్వంలో లాగా ఒక్కో పార్టీ వారికి ఒక్కో రకంగా.. రాజకీయ కక్షలతో పథకాలు అందకుండా చేసే విధంగా తాము వ్యవహరించబోమన్నారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందుతాయని స్పష్టం చేశారు. బీసీలకు దేశంలో గతంలో ఏ పార్టీ ఇవ్వని విధంగా ఒక రక్షణ చట్టాన్ని తీసుకొస్తున్నట్టు తెలిపారు. వైసీపీ హయాంలో పేరుకు బీసీలకు పదవులు ఇస్తున్నామని పేరుకే తప్ప జరిగిన న్యాయం ఏమీ లేకపోగా బీసీలపై దాడులు కూడా ఎక్కువగా జరిగాయన్నారు. అందుకే బీసీల రక్షణ కోసం చట్టాన్ని తీసుకొస్తామని హామీ ఇచ్చారు. ఎప్పుడు పంట నష్టపోయినా రైతులకు పరిహారం అందిస్తామన్నారు. పరిశ్రమలు స్థాపించి యువతకు ఉద్యోగాలిచ్చే చొరవ కూడా తమ ప్రభుత్వం తీసుకుంటుందన్నారు. ప్రజలు ఏ ప్రభుత్వం అయితే మంచి జరుగుతుందన్నది ఆలోచించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మండల ఇన్చార్జి ఎల్. నారాయణ చౌదరి, టిడిపి కన్వీనర్ ముత్యాలరెడ్డి, బీసీ సెల్ పార్లమెంటు అధ్యక్షుడు కుంటిమద్ది రంగయ్య తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ స్తంభం పైనుంచి పడి యువకుడు మృతి

విశాలాంధ్ర-బొమ్మనహాళ్: బొమ్మనహాల్ మండలం ఉంతకల్లు గ్రామంలో గురువారం కేబుల్ వైర్ చుట్టేందుకు విద్యుత్ స్తంభం ఎక్కి ప్రమాదవశాత్తు అక్కడ నుండి కిందకు పడి 30 ఏళ్ల యువకుడు తీవ్ర గాయలతో బళ్లారి విమ్స్ చికిత్స పొందుతూ మృతి చెందాడు. స్థానికులు తెలిపిన వివరాల మేరకు.. ఉంతకల్లు గ్రామానికి చెందిన కె. ఎర్రిస్వామి (30) అనే యువకుడు ఓ పెట్రోల్ బంకులో పనిచేస్తూ ఖాళీ సమయంలో గ్రామంలోనే విద్యుత్ సమస్యల రిపేరీలను చేస్తు కుటుంబాన్ని పోషించుకునేవాడు. ఈ క్రమంలోనే గ్రామానికి చెందిన హనుమంతరాయ ఇంటికి సంబంధించి కేబుల్వైర్ను మార్చేందుకు విద్యుత్ స్తంభం ఎక్కాడు. ఆ సమయంలో విద్యుత్ సరఫరాలోనే ఉంది. ఎలాంటి ఎల్సీ తీసుకోకుండా కేబుల్ వైర్ చుట్టేందుకు వెళ్లేగా అక్కడి నుండి ప్రమాదవశాత్తు కింద పడ్డాడు. స్థానికులు వెంటనే తీవ్ర గాయాలతో ఉన్న ఎర్రిస్వామిని వెంటనే బళ్లారి విమ్స్ ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ సాయంత్రం మృతి చెందిన్నట్లు తెలిపారు. ఈ విషయంపై బొమ్మనహాళ్ పోలీసులున వివరణ కోరగా మాకు సమాచారం అయితే అందింది ఎలాంటి ఫిర్యాదు అందలేదు, ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకోని దర్యాప్తు చేస్తామన్నారు. మృతుడు ఎర్రిస్వామికి భార్య గంగమ్మతో పాటు ముగ్గురు పిల్లలు ఉన్నారు.

విశాలాంధ్ర శ్రీ సత్యసాయి

www.visalaandhra.com

కర్నూలు, శుక్రవారం 10,నవంబర్ 2023

సత్య సాయి బాబా జన్మ దినోత్సవ వేడుకలను విజయవంతం చేయాలి

యుద్ధ ప్రాతిపదికన పనులు చేపట్టాలి....జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు, ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి

విశాలాంధ్ర-పుట్టపర్తి : శ్రీసత్యసాయిబాబా 98వ జన్మదిన వేడుకలను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ పి. అరుణ్ బాబు పుట్టపర్తి ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి తెలిపారు. గురువారం ఉదయం పుట్టపర్తి కలెక్టర్ లోని స్పందన సమావేశ మందిరంలో జాయింట్ కలెక్టర్ టీఎస్ చేతన్, డిఆర్ఓ కొండయ్య, మున్సిపల్ చైర్మన్ తుంగ ఓబులపతి ,ట్రస్ట్ ప్రతినిధులు చీఫ్ సెక్యూరిటీ అధికారి సి.వి.వసుదేవన్, హెచ్ఆర్సి నారాయణ ప్రభు, తదితరుల తో కలిసి వేడుకల సందర్భంగా చేపట్టవలసిన ముందస్తు ఏర్పాట్లపై జిల్లా ప్రభుత్వ శాఖ అధికారుల తో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పలు సూచనలు ఆదేశాలు జారీ చేసిన అనంతరం మాట్లాడుతూ గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని శ్రీ సత్యసాయి బాబా జన్మదిన వేడుకలను విజయవంతం చేసేందుకు ఇప్పటినుండే ప్రణాళిక బద్ధంగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ సమావేశంలో పుట్టపర్తి ఎస్ డిపిఓ ఆర్.వసుదేవ్,ఆర్డీవో భాగ్యరేఖ, డ్వామా పిడి రామాంజనేయులు, డిఆర్డిఏ పిడి నర్సయ్య, ఆర్టీసీ ఆర్ఎం మధుసూదన్, డిఎంహెచ్ఓడా.ఎస్వి కృష్ణారెడ్డి, డిసిహెచ్ఎస్ డా. తిప్పే నాయక్, ఆర్డబ్ల్యూఎస్ఈ రషీద్ ఖాన్, డిపిఓ ఇన్చార్జ్ శివకుమారి, మున్సిపల్ కమిషనర్ శేషన్న, పంచాయతీరాజ్ ఎస్ఈ గోపాల్ రెడ్డి, ట్రాన్స్పోర్ట్ అధికారి కరుణాకర్ , విద్యుత్ శాఖ డీఈ మోసెస్ మత్స్య శాఖఅధికారి చంద్రశేఖర్ రెడ్డి,మైన ఇరిగేషన్ గంగాధర్ ,టూరిజం శాఖ మేనేజర్ ప్రతాపరెడ్డి, ప్రొవిజన్ సబ్ ఇన్స్పెక్టర్ ఉమా మనోహర్ రాజు, తాసిల్దార్ నవీన్ , పాల్గొన్నారు.

లేపాక్షి ఆలయ చైర్మన్ పై రాజకీయ వ్యూహాలు..?

- లేపాక్షిలో చర్చగా మారిన చైర్మన్ పదవి
- అధికార నాయకులు చుట్టూ ఆశావాహులు
- బీసీలకే దక్కాలని పై స్థాయిలో చర్చలు
- పదవి కాదు.. బాధ్యతగా ఉండాలంటున్న ప్రజలు

విశాలాంధ్ర-లేపాక్షి : దక్షిణ భారతదేశంలోని అత్యంత చరిత్ర కలిగిన లేపాక్షి శిల్పకళ దుర్గా వీరభద్రేశ్వర స్వాముల దేవాలయ చైర్మన్ పై నోటిఫికేషన్ రాకనే రాజకీయ వ్యూహాలు పెద్ద ఎత్తున మొదలెట్టేశారు. 2016 ఉత్సవాలు తో రోజు రోజు పెద్ద ఎత్తున యాత్రికులు భక్తులు ఇతర రాష్ట్రాలు దేశ నాయకులు లేపాక్షి వైపు అడుగులు వేడి మే కాకుండా యునెస్కో గుర్తింపుకు దగ్గరలో ఉండడంతో దేశ స్థాయిలో గుర్తింపు ఉన్న దేవాలయం కావడంతో లోలోపలే పోటీలు పెరిగినట్టు సమాచారం. అయితే వైఎస్ఆర్సిపి అధికారంలోకి వచ్చిన నాలుగు సంవత్సరాలు కావస్తున్న ఇంతవరకు ఖాళీగా ఉన్న చైర్మన్ పదవి కోసం కొంతమంది గుట్టుచప్పుడు కాకుండా ఇప్పటికే అధికార పార్టీ నాయకుల ఆశీస్సులు ఉన్నాయని వారి ద్వారా అందాల్సిన ఉత్తరాలు కూడా మా పేర్లు రాసి అధిష్టానానికి పంపినట్టు లేపాక్షి లో పెద్ద ఎత్తున చర్చకు తావిస్తుంది. లేపాక్షి లో పెద్ద మనుషులని చెప్పుకునే ఓ ఇద్దరూ తీవ్ర స్థాయిలో ప్రయత్నాలు చేస్తున్నట్టు విశ్వసనీయ సమాచారం. అయితే చోళ సముద్రం, మానేంపల్లి, పులమతి, సిరివరం లో పార్టీ కోసం కృషి చేసి ఏ పదవులు ఆశించకుండా ఉన్న కొంతమంది బీసీ సామాజిక వర్గానికి చెందిన పేర్లు కూడా పరిశీలిస్తున్నట్టు సమాచారం. అధికార పార్టీకి చెందిన మరో కొంతమంది నాయకులు ఎట్టి పరిస్థితుల్లో కూడా ఈసారి బీసీకి అవకాశం కల్పించాలని మరోచోట చర్చలు జరుగుతున్నట్టు సమాచారం. అయితే చరిత్ర కలిగిన దేవాలయాల బాధ్యత తీసుకునే ముందు ఎలాంటి రాజకీయాలకు తావు లేకుండా సాంప్రదాయ పద్ధతిలో అతిథిని ఆహ్వానించి ఆలయ ప్రతిష్ట పెంచే విధంగా ఉండాలని భవిష్యత్ యునెస్కో గుర్తింపుకు ముందడుగు వేసే విధంగా కృషి చేసే వ్యక్తులకు అవకాశం కల్పించాలని భక్తులు యాత్రికులు కోరుకుంటున్నారు..

గర్భవతులకు పరీక్షలు

విశాలాంధ్ర-ధర్మవరం : మండల పరిధిలోని దర్శనమల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గురువారం 32 మంది హైరిస్కు గర్భవతులకు పరీక్షలు నిర్వహించి వైద్య చికిత్సలను అందించడం జరిగిందని మెడికల్ ఆఫీసర్ దిలీప్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా పీఎం ఎస్ఎంఎస్ కార్యక్రమం కూడా జరిగిందని, తదుపరి గర్భవతిగా ఉన్నప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలు గూర్చి రక్తహీనత ఆవశ్యకత గూర్చి తెలియజేయడం జరిగిందన్నారు. తదుపరి హాజరైన గర్భవతులకు అవధూత మాదన్న స్వామి ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ కళావతి, సూపర్వైజర్ రాజశేఖర్ రెడ్డి, ఏఎన్ఎంలు, ఎం.ఎల్.హెచ్.పి బ్లు పాల్గొన్నారు.

గ్రంథాలయ వారోత్సవాలను విజయవంతం చేయండి

గ్రంథాలయ అధికారిని అంజలి సౌభాగ్యవతి

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని బాబు జగ్జీవన్ రామ్ నగర్ లో గల గ్రంథాలయంలో ఈనెల 14 నుండి 20వ తేదీ వరకు ఏడు రోజులు పాటు 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను నిర్వహిస్తున్నట్లు గ్రంథాలయ అధికారిని అంజలి సౌభాగ్యవతి తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ ఉన్నత పాఠశాల విద్యార్థులకు వివిధ పోటీలు నిర్వహిస్తామని, జూనియర్ విభాగంలో 6, 7వ తరగతులు, సీనియర్ విభాగంలో 8, 9, 10 తరగతి తరగతులకు పోటీలు నిర్వహిస్తామన్నారు. ఈ పోటీలు యందు పాల్గొని విద్యార్థులు ఈనెల 13వ తేదీ సాయంత్రం లోగా సమాచారాన్ని మాకు పంపాలని తెలిపారు. ప్రతి అంశము ప్రతి తరగతి నందు ఇద్దరిని మాత్రమే ఎంపిక చేసి ప్రతి స్కూల్ నుండి పది మందిని మాత్రమే పంపాలని ఆయా పాఠశాలల హెచ్ఎం లకు వారు సూచించారు. ఈనెల 14న బాలల దినోత్సవం, 15న పుస్తక ప్రదర్శన, 16న గ్రంథాలయ ఉద్యమాల్లో పాల్గొన్న ప్రముఖులు, 17న కవి సమ్మేళనం, 18న చిత్రలేఖనం క్విజ్, 19న దిశా చట్టం, మహిళా సాధికారత పై చర్చ, 20న డిజిటల్ గ్రంథాలయం పై విద్యార్థులకు అవగాహన. ఈ కార్యక్రమాలన్నీ ఉదయం 10 గంటల నుండి 11:30 గంటల వరకు ఉంటాయని తెలిపారు. కావున విద్యార్థులు, పాఠకులు, యువతి, యువకులు, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు.

ప్రభుత్వ నియమ నిబంధనలు పాటించాలి

విశాలాంధ్ర - ధర్మవరం : ఈనెల దీపావళి పండుగను పురస్కరించుకొని టపాసులను విక్రయించే షాపుదారులు ప్రభుత్వ నియమ నిబంధనలను తప్పక పాటించాలని ఆర్డీవో రమేష్ రెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా టపాసులను విక్రయించే షాపుదారులతో గురువారం ఆర్డిఓ ఆధ్వర్యంలో సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో తో పాటు డిఎస్పి శ్రీనివాసులు, స్థానిక తహసిల్దార్ యు గేశ్వరి దేవి, అగ్నిమాపక అధికారి రాజు పాల్గొని, పాటించాల్సిన నియమ నిబంధన గూర్చి వివరించారు. అనంతరం ఆర్డీవో రమేష్ రెడ్డి మాట్లాడుతూ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో టపాసులను విక్రయించేందుకు స్థలమును ఏర్పాటు చేయడం జరిగిందని, అక్కడే షాపు దారులు టపాసులను విక్రయించాలని తెలిపారు. అంతేకాకుండా ప్రతి షాపు షాపుకు మధ్య కొంత దూరం ఉండాలని, ఎటువంటి ప్రమాదాలు జరగకుండా ముందు జాగ్రత్తగా బకెట్లో నీరు, ఇసుకను కూడా నిల్వ ఉంచుకోవాలన్నారు. తదుపరి విద్యుత్ శాఖ, అగ్నిమాపక అధికారి, మున్సిపల్ కమిషనర్ ద్వారా అనుమతి పొంది లైసెన్సుతో విక్రయాలు చేసుకునే అవకాశం ఉందన్నారు. నియమ నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకోబడుతుందని తెలిపారు. తదుపరి అధికారులు అందరూ కూడా గ్రౌండ్ను పరిశీలించి తగు సూచనలను ఇచ్చారు.

చట్టముపై అవగాహన ప్రతి ఒక్కరూ చేసుకోవాలి

విశాలాంధ్ర-ధర్మవరం: విద్యార్థులందరూ కూడా చట్టంపై అవగాహన చేసుకోవాలని సీనియర్ సివిల్ గీతావాణి తెలిపారు. ఈ సందర్భంగా గురువారం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జాతీయ న్యాయ సేవల దినోత్సవం కార్యక్రమాన్ని జడ్జి నిర్వహించారు. అనంతరం జడ్జి గీతావాణి మాట్లాడుతూ జాతీయ చట్టపరమైన అక్ష రాష్ట్ర దినోత్సవ సందర్భంగా పలు న్యాయపరమైన విషయాలను వారు విద్యార్థులకు వివరించారు. చట్టముపై వినియోగాన్ని న్యాయపరమైన చట్టంగా బాల్య వ్యవస్థ నుంచి పౌరుల స్థాయి వరకు తప్పిదాలను చేసినప్పుడు శిక్షలను ఎలా ఉంటాయి అనేది వారు వివరించారు. విద్యార్థులందరూ సక్రమ మార్గంలో నడవడానికి వారు పలు విషయాలను తెలియజేశారు.ఈ కార్యక్రమంలో న్యాయవాది బాలసుందరి, ప్రభుత్వ ఆసుపత్రి డాక్టర్ వివేక్, పాఠశాల హెచ్ఎం శైలజ, హిందీ పండిట్ వేణుగోపాల్, న్యాయవాదులు రవి, ప్రసాద్ తో పాటు ఉపాధ్యాయులు నాగేంద్ర, ప్రసాద్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

పట్టణ ఆరోగ్యమే లక్ష్యం : మున్సిపల్ చైర్మన్

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణ ప్రజల ఆరోగ్యమే మహా లక్ష్యము అని మున్సిపల్ చైర్మన్ కాచర్ల లక్ష్మీ పేర్కొన్నారు. ఈ సందర్భంగా గురువారం ఇందిరానగర్ సచివాలయంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి వారు ముఖ్య అతిథిగా విచ్చేశారు.అనంతరం అక్కడ ఏర్పాటుచేసిన ఐసిడిఎస్ ప్రదర్శనను వారు తిలకించారు. అనంతరం ఐసిడిఎస్ వారు పౌష్టిక ఆహారము గర్భవతుల యొక్క ఆరోగ్య రక్షణ పై వారు చైర్మన్ కు వివరించారు. అనంతరం కాచర్ల లక్ష్మీ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ప్రజలకు ఎంతగానో ఉపయోగపడటమే కాకుండా ఆరోగ్యం పట్ల తగిన అవగాహన వైద్యులచే ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. అనంతరం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి, ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డికి పట్టణ ప్రజల తరపున వారు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో 257 మందికి వైద్య చికిత్సలను అందించడంతోపాటు ఉచితంగా మందులను కూడా పంపిణీ చేయడం జరిగింది అన్నారు. తదుపరి 95 మందికి కంటి వైద్య చికిత్సలను కంటి వైద్యాధికారి ఉరుకుందప్ప అందించి ఆరు మందికి అద్దాల పంపిణీను చేశారు. స్పెషల్ ఆఫీసర్లతో పాటు వార్డు కౌన్సిలర్ కేశగాల్ల రామలక్ష్మమ్మ,వార్డు ఇంచార్జ్ కృష్ణమూర్తి,వార్డు ప్రజలు పాల్గొన్నారు.

నకిలీ సిగరెట్లు పట్టివేత

విశాలాంధ్ర-చిలమత్తూరు: కోడికొండ చెక్ పోస్ట్ లో ఒక చిల్లర దుకాణంలో అక్రమంగా నకిలీ సిగరెట్లు విక్రయాలు జరుగుతుండగా విజిలెన్స్ ఎస్పీ ఆదేశాల మేరకు సీఐ రామ్ రావు ఎస్సై జైపాల్ రెడ్డి కలిసి దుకాణంపై దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో 3 లక్షల 75 వేల 720 విలువచేసే నకిలీ సిగరెట్ బాక్సులను విజిలెన్స్ అధికారులు స్వాధీనం చేసుకుని స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా విజిలెన్స్ అధికారులు మాట్లాడుతూ అక్రమంగా సిగరెట్లు అమ్ముతున్నారని సమాచారం రావడంతో దుకాణం పై దాడులు చేశామన్నారు. ఈ దాడుల్లో గంగాధర్ అనే వ్యక్తి దుకాణంలో నకిలీ సిగరెట్లు పట్టు పడ్డాయి అన్నారు. సిగరెట్ల స్వాధీనం చేసుకుని ఆ వ్యక్తిపై కేసు నమోదు చేస్తున్నట్లుగా విజిలెన్స్ అధికారులు తెలిపారు. అధికారులతో పాటు డీసీటీవో జయలక్ష్మి కానిస్టేబుల్ముని అప్ప పాల్గొన్నారు.

ఎవడబ్బ సొమ్ము.. సచివాలయాల్లో వైసీపీ జెండా

విశాలాంధ్ర - పెనుకొండ : పట్టణంలోని తెదేపా కార్యాలయం నందు గురువారం టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సవిత మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వాన్ని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని స్థానిక శాసనసభ్యులు శంకర్ నారాయణ ను వారు చేస్తున్న పనులు అకృత్యాల గురించి వివరించారు, పదేళ్ల నుంచి బెయిల్ తిరుగుతూ, బాబాయి హత్య కేసులో సైతం ఎంపీ అవినాష్ రెడ్డి అరెస్టు కాకుండా చూడటం కోర్టులను మేనేజ్ చేయడం కాదా చంద్రబాబు నాయుడు గురించి మాట్లాడే అర్హత నీకు లేదు పెనుకొండ నియోజకవర్గం ఎమ్మెల్యే శంకరనారాయణ ను నియోజకవర్గంలో ప్రజలందరూ నిన్ను చీదరించుకొని నిన్ను మీపార్టీ నాయకులే దూరం పెట్టారు, నీ ఉనికి కోసం మా నాయకుడు చంద్రబాబు నాయుడుని విమర్శిస్తావామాట్లాడే ముందు నోరు అదుపులోని పెట్టుకొని మాట్లాడు శంకర్ నారాయణ ఇంకోసారి మా నాయకుడు చంద్రబాబు గురించి మాట్లాడినావో ప్రజలే నీమీద తిరుగుబడి నిన్ను ధర్మవరంకు తరిమి తరిమి కొడతారు జాగ్రత్త ఖబడ్దార్ శంకర్ నారాయణఎవడబ్బ సొమ్ము అని గోరంట్ల లోని సచివాలయాల్లో వైసీపీ జెండా ఎగరవేస్తార అధికారులు వైసీపీ నాయకులకు తొత్తులుగా మారారు. అంటూ ఎమ్మెల్యే శంకర్ నారాయణ, పై వైసీపీ ప్రభుత్వం పై మండి పడ్డారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పిడుగు పడి యువకుడు మృతి

విశాలాంధ్ర-కొత్తచెరువు: మండల పరిధిలోని పాత దేవరపల్లి గ్రామానికి చెందిన గంగాధర్(26) బుధవారం రాత్రి పిడుగుపాటుకు మృతి చెందాడు. ఇంటి వద్ద నుండి గొర్రెల మంద వద్దకు వెళుతుండగా వర్షము రావడంతో పిడుగు పడింది. దీనితో ఆయన ఆపస్మిక స్థితికి చేరుకున్నారు. కుటుంబ సభ్యులకు తెలియజేయడముతో ఆయనను సత్యసాయి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ కు తరలించారు. అప్పటికే మృతి చెందినట్లు డాక్టర్లు తెలిపారు, భార్య 9 నెలల గర్భిణి కావడంతో ఆమెను ఓదార్చడం ఎవరి వలన కాలేదు. వీరి కుటుంబ సభ్యులను మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి గురువారం పరామర్శించి జరిగిన సంఘటన గురించి అడిగి తెలుసుకున్నారు. ధైర్యంగా ఉండాలని వారికి సూచించారు. అనంతరం వారికి ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి ఎస్. శ్రీనివాసులు, జిల్లా కార్యదర్శి సామకోటి ఆదినారాయణ, మండల కన్వీనర్ రామకృష్ణ, టౌన్ కన్వీనర్ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

సచివాలయం ను ప్రారంభించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర-ఎన్పికుంట: మండల పరిధిలోని వెలిచెల మల క్రాస్లో నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయమును గురువారం శాసనసభ్యులు డాక్టర్ పివి.సిద్దారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పల్లె ప్రజల చెంతకు పాలన అందించాలని సంకల్పంతో చేపట్టిన ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ప్రజల వద్దకు పాలన అందించే దిశగా అడుగులు వేస్తోందన్నారు. గ్రామస్థాయిలో సచివాలయాలను ఏర్పాటు చేసి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను పేద ప్రజలకు అందిస్తోందని వివరించారు. సచివాలయం ద్వారా ప్రజలకు అన్ని రకాల సేవలను అందిస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ ఈటె రాము, వైసిపి మండల కన్వీనర్ రంగారెడ్డి, సర్పంచులు జమున, వెంకటేష్, మండల ఉపాధ్యక్షులు సంపూర్ణ,మాజీ జడ్పిటిసి రాఘవయ్య, వైసిపి నాయకులు శ్రీరాములు, గోపాల్, సచివాలయ సిబ్బంది వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

ఉరి వేసుకొని యువకుడు ఆత్మహత్య

విశాలాంధ్ర-సోమందేపల్లి: మండల కేంద్రంలోని సప్తగిరి కాలనీలో నివాసముం టున్న శ్రీనివాస్ అని యువకుడు గురువారం ఆత్మహత్యకు పాల్పడ్డాడు. పోలీసు లు తెలిపిన వివరాల మేరకు శ్రీనివాసులు చిలమత్తూరు మండలం నల్లరాల్లపల్లి ఇతని సొంత గ్రామం ఇక్కడ మగ్గం నేస్తూ జీవనం చేసేవాడని ఇతనికి భార్య లలిత కుమార్తె మృదుల శ్రీ(6) ఉన్నారు. భార్య కాపురానికి రాలేదని మనస్థాపన చెంది ఆత్మహత్య చేసుకున్నట్లు కుటుంబ సభ్యుల ఫిర్యాదు చేశారని తెలియజేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు.

నీటి దీపావళి పై అవగాహన

మున్సిపల్ చైర్మన్ కాచర్ల లక్ష్మి

విశాలాంధ్ర-ధర్మవరం: నీటి దీపావళి పై ప్రతి ఒక్కరూ అవగాహన కార్యక్రమాన్ని చేసుకోవాలని మున్సిపల్ చైర్మన్ కాచర్ల లక్ష్మి తెలిపారు. ఈ సందర్భంగా గురువారం పట్టణంలోని తిక్క స్వామి నగర్ లో మున్సిపాలిటీ నీటి శుద్ధి కేంద్రం ను వారు పరిశీలించారు. కేంద్ర పట్టణాభివృద్ధి సంస్థ ఆదేశాల మేరకు జల్ దీవాలి (నీటి దీపావళి) అనే కార్యక్రమాన్ని మెప్మా ఆధ్వర్యంలో నిర్వహించారు. నీటి సరఫరా చేసేముందు నీటిని మున్సిపాలిటీ సిబ్బంది ఏవిధంగా శుద్ధి చేస్తారో అనే విషయాలను వారు వివరించారు. ఈ ప్రకారంగా నీటి విలువ ప్రతి ఒక్కరు తెలుసుకోవాలని మహిళలు నీరు వృధా కాకుండా చూసుకోవాలని తెలిపారు.ఫిల్టర్లు శుద్ధమైన నీటిని ఎలా పట్టణములో కొళాయిలకు ఎలా సరఫరా చేస్తారో మహిళలకు వారు వివరించారు. నీటి సరఫరా చేసేటప్పుడు మున్సిపల్ నీటిని సక్రమంగా వాడుకోవాలని తెలిపారు. తదుపరి మహిళలకు బ్యాగులు,వాటర్ బాటిళ్లు, గ్లాసులు, కిట్లను సంఘ సభ్యులకు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ వేముల జయరాం రెడ్డి, ఏఈలు, డీఈ లు,అమృత్ కోఆర్డినేటర్, మెప్మా సంఘం సభ్యులు ఆర్పీలు పాల్గొన్నారు.

పోలీస్ స్టేషన్లో న్యాయం జరిగేంత వరకు పోరాటాం ఆగదు

విశాలాంధ్ర-ధర్మవరం : పట్టణంలోని పోలీస్ స్టేషన్లో ప్రతి ఒక్కరికి న్యాయం జరిగేలా లేదని,న్యాయం జరిగేంత వరకు మా పోరాటాలు ఆపమని సిపిఐ పట్టణ కార్యదర్శి రవికుమార్, సహాయ కార్యదర్శి రమణ, చేనేత కార్మిక సంఘం అధ్యక్షులు వెంకటస్వామి తెలిపారు. ఈ సందర్భంగా గురువారం వారు మాట్లాడుతూ ఈనెల 15న రాజకీయ పార్టీలతో రౌండ్ టేబుల్ సమావేశాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు.పోలీస్ స్టేషన్లో కొన్ని రోజులుగా సివిల్ పంచాయతీలో నిమగ్నమైన వారిపై చర్యలు తీసుకోవాలని బాధితులతో కలిసి ఎస్పీకి కూడా వినతి పత్రం ఇవ్వడం జరిగిందన్నారు. సామాన్య ప్రజలకు ఏదైనా సమస్య వస్తే పోలీస్ స్టేషన్లో న్యాయం జరగడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా ఇదే పనితీరు వల్ల ఏదైనా సమస్య ప్రశ్నిస్తే వారిపై అక్రమ కేసులు పెట్టడం దాడులు చేయడం జరగడం దారుణమని తెలిపారు. అందుకే వీటన్నింటిపై ప్రజాక్షేత్రంలో పెట్టి అన్ని రాజకీయ పార్టీలతో రౌండ్ టేబుల్ సమావేశంలో తగిన నిర్ణయాన్ని తీసుకుంటామని తెలిపారు.

ఉపాధి హామీ పనుల ద్వారా అభివృద్ధిని చూపండి

జిల్లా విజిలెన్స్ అధికారి రమణారెడ్డి

విశాలాంధ్ర-ధర్మవరం: ఉపాధి హామీ పనుల ద్వారా అభివృద్ధిని చూపాలని జిల్లా విజిలెన్స్ అధికారి రమణారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా గురువారం ఎంపీడీవో కార్యాలయంలో గత ఆర్థిక సంవత్సరంలో ఉపాధి హామీ నిధుల ద్వారా చేపట్టిన పనులను వారు ప్రజావేదిక ద్వారా నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ గత ఆర్థిక సంవత్సరంలో ఉపాధి హామీ నిధుల ద్వారా చేపట్టిన రూ.10,34,76,318 లను ఖర్చు చేయడం జరిగిందన్నారు. గత నెల 19వ తేదీ నుండి నేటి వరకు తనిఖీలు నిర్వహించి నాడు ఓపెన్ ఫార్మ్ నిర్వహించడం జరిగిందని తెలిపారు.. ఈ కార్యక్రమంలో ఆడిట్ అధికారి కాంతయ్య,, డిఆర్డిఏ పెన్షన్ ఏపీఓ శివమ్మ, ఎంపీడీవో సౌజన్యకుమారి,, ఏపీఓ అనిల్ కుమార్ రెడ్డి, సచివాలయ సిబ్బంది, ఇంజనీరింగ్ సిబ్బంది, వెల్ఫేర్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

సైన్ బోర్డ్ విడుదల.... మండల పరిధిలోని పోతుల నాగేపల్లి గ్రామ సచివాలయంలో గురువారం నాడు ఆంధ్ర ప్రదేశ్కు జగన్ ఎందుకు కావాలంటే అనే కార్యక్రమాన్ని సర్పంచ్ విష్ణువర్ధన్ రెడ్డి,ఎంపీటీసీ రమాదేవి,వైస్ ఎంపీపీ చిన్న కృష్ణారెడ్డి, విస్తరణాధికారి మమతాదేవిలు ఆవిష్కరించారు. అనంతరం ఆ కార్యక్రమం యొక్క ప్రాధాన్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో సచివాలయ కన్వీనర్ శ్రీనివాసరెడ్డి, మండల కన్వీనర్ రామయ్య, పోతుల నాగేపల్లి, సీసీ కొత్తకోట- గ్రామ ప్రజలు,నాయకులు, స్వయం సహాయక సంఘ సభ్యులు, గ్రామ వాలంటీర్లు, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు విద్యార్థులు ఎంపిక

విశాలాంధ్ర-లేపాక్షి : ఆర్డిటీ మైదానంలో బుధవారం జరిగిన స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా కింద జిల్లా స్థాయిలో సాఫ్ట్బాల్, బేస్ బాల్ పోటీల్లో ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్టు ప్రధానోపాధ్యాయురాలు సుధామణి. ఫిజికల్ డైరెక్టర్ ఆదినారాయణ పేర్కొన్నారు. పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న గాయిత్రీ, 9వ తరగతి చదువుతున్న గుణశేఖర్ బేస్ బాల్ పోటీల్లో ప్రతిభ చాటారన్నారు. అదేవిధంగా 9వ తరగతి చదువుతున్న మారుతీ సాఫ్ట్బాల్ పోటీల్లో సత్తాచాటారన్నారు. ఈనెలలో గుంటూరులో జరిగే రాష్ట్ర స్థాయి. పోటీల్లో పాల్గొంటారన్నారు. క్రీడల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఉపాధ్యా యులు, విద్యార్థుల తల్లిదండ్రులు అభినందనలు తెలిపారు. యోగాలో రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థి లేపాక్షి మహాత్మజ్యోతిబా పూలే ఏపి గురుకుల పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న విద్యార్థి జోగి మహేంద్ర రాష్ట్ర స్థాయి యోగా పోటీలకు ఎంపికైనట్టు ప్రిన్సిపాల్ ప్రసాద్ తెలిపారు. రాష్ట్ర యోగా అసోషియేషన్ వారు భీమవరం లో నిర్వహించిన 36వ రాష్ట్ర యోగాసన చాంపియన్ షిప్-2023 యోగా లో ఎంపికైయ్యారని ఆయన తెలిపారు. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక కావడానికి కృషి చేసిన పిఈటీలు సందీప్,రామాంజినేయులనుప్రిన్సిపాల్తో ఉపాధ్యాయులు సన్మానించారు.

వైసీపీతోనే అభివృద్ధి సాధ్యం

విశాలాంధ్ర-గోరంట్ల: ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి తోనే ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి సాధ్యమవుతుందని శ్రీ సత్యసాయి జిల్లా వైఎస్ఆర్సిపి అధ్యక్షులు పెనుకొండ ఎమ్మెల్యే మాల గుండ్ల శంకర నారాయణ తెలిపారు, ప్రభుత్వం నిర్వహిస్తున్న ఆంధ్రప్రదేశ్ కు జగన్ ఎందుకు కావాలంటే కార్యక్రమాన్ని ఎమ్మెల్యే మాల గుండ్ల పట్టణంలోని ఒకటవ సచివాలయంలో నిర్వహించారు, ఈ సందర్భంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరించి కార్యక్రమాన్ని ప్రారంభించారు, ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... ప్రజలకు గత నాలుగున్నర ఏళ్లలో చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలు లబ్ధిని వివరించాలని, గ్రామ వార్డు సచివాలయ వ్యవస్థ ద్వారా అవినీతి రహిత పాలన పై ప్రజలకు వివరించాలని గత ప్రభుత్వంలో జరగని అభివృద్ధి సంక్షేమం, ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అహర్నిశలు కృషి చేస్తూ తీవ్రంగా కృషి చేస్తున్నారని వెల్లడించారు, సచివాలయాల పరిధిలో సచివాలయ అధికారులు సిబ్బంది వాలంటీర్లు వారి కేటాయించిన ఇళ్లకు వెళ్లి అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు, అదేవిధంగా ఒకటవ సచివాలయం పరిధిలో ప్రత్యక్ష నగదు బదిలీ ద్వారా 6788 మంది లబ్ధిదారులకు ఇరవై ఒక్క కోట్ల 99 లక్షల 92, 370 రూపాయలు లబ్ధి చేకూరగా మొత్తం పరోక్ష ప్రయోజనాలు డిబిటి మరియు నాన్ డిబిటీ ద్వారా 9502 మంది లబ్ధిదారులకు 33 కోట్ల రెండు లక్షల 82 వేల 388 రూపాయలు లబ్ధి చేకూరడం జరిగిందని ప్రజలు గమనించాలని కోరారు, అలాగే ఈ కార్యక్రమాన్ని ఎలా నిర్వహించాలని దానిపై సూచనలు చేశారు, ఈ కార్యక్రమంలో సర్పంచ్ సరోజా నాగే నాయక్, ఉప సర్పంచ్ రాజారెడ్డి, జడ్పిటిసి పాలే జయరాం నాయక్, తహసీల్దార్ రంగనాయకులు, ఎంపీడీవో రఘునాథ్ గుప్తా, జడ్పీ కోఆప్షన్ డాక్టర్ బాషా, సెంట్రల్ బ్యాంక్ డైరెక్టర్ రైతు విభాగం అధ్యక్షులు పాటూరి శంకర్ రెడ్డి, సుబ్బారెడ్డి, మండల కన్వీనర్ లక్ష్మీనరసప్ప, పట్టణ కన్వీనర్ ధనారెడ్డి,మెదర శంకర, తులసి కుమార్, మండల సచివాలయ కన్వీనర్ సమరసింహారెడ్డి, సత్యనారాయణ,ఎంపీటీసీ సోమశేఖర్,సచివాలయం ఉద్యోగులు,వార్డు సభ్యులు పాల్గొన్నారు.అదే విధంగా గుమ్మయ్యగారి పల్లి క్రాస్ నందు గల వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు అనంతరం గుమ్మగారిపల్లి క్రాస్ నందు కార్యక్రమాన్ని ప్రారంభించారు.

ఉపాధి హామీ పథకం లో అవకతవకలు

సామాజిక తనిఖీలో రూ.54,376 రికవరీ.. డ్వామా పిడి రామాంజనేయులు

విశాలాంధ్ర - తాడిమర్రి : మండలంలోని ఎంపీడీవో కార్యాలయంలో గురువారం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం అనుసంధానముతో 2022-23 ఆర్థిక సంవత్సరములో జరిగిన పనులకు 17వ విడత సామాజిక తనిఖీ ప్రజావేదికను ఎంపీడీవో విజయలక్ష్మి, డ్వామా పిడి రామాంజనేయులు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సామాజిక తనిఖీ ప్రజావేదికలో వివిధ పనుల విభాగాలలో ప్రగతి వివరాలతో పాటు లోటుపాట్లను కూడా వారు గుర్తించడం జరిగింది. అనంతరం తాడిమర్రి మండలంలోని 17 గ్రామ పంచాయతీల ద్వారా రూ.54,376 లను రికవరీ చేయడానికి ఆదేశాలను జారీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా విజిలెన్స్ అధికారి రమణారెడ్డి, అసిస్టెంట్ విజిలెన్స్ అధికారి రాజకుమార్, ఎస్ఆర్పి కాంతయ్య, ఏపీవో సంజీవరెడ్డి, ఇంజనీరింగ్ కన్సిడెంట్ అశోక్ కుమార్ రెడ్డి, పంచాయతీరాజ్ ఏఈ రవికుమార్, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ లక్ష్మి, సచివాలయ సిబ్బంది, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, ఉపాధి హామీ కూలీలు, మెట్స్ ,రైతులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

ఉచిత వివాహాలకు దరఖాస్తు చేసుకోండి

విశాలాంధ్ర-కొత్తచెరువు: ఉచిత వివాహాలకు అర్హులైన యువతి యువకులు దరఖాస్తులు చేసుకోవాలని ,ప్రముఖ బిల్డర్ సాయి కృష్ణ తెలిపారు ,సత్యసాయి బాబా 98వ జయంతి వేడుకలను పురస్కరించుకొని ,మండల పరిధిలోని చెన్నకేశవ పురములోనిలక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయంలో, ఉచిత సామూహిక వివాహాలు డిసెంబర్ 17వ తేదీ ఉదయం నిర్వహించడం జరుగుతుందన్నారు. కావున యువకులకు 21 సంవత్సరం, యువతికి 18 సంవత్సరాలు పూర్తి అవ్వాలన్నారు. దరఖాస్తులను పర్తి సాయి ధర్మశాలను సంప్రదించాలన్నారు.

చంద్రబాబుతోనే రాష్ట్ర అభివృద్ధి పురోగతి

విశాలాంధ్ర-కనగానపల్లి: ఏపీకి మరోసారి చంద్రబాబు సీఎం అయితేనే రాష్ట్ర అభివృద్ధి పురోగతి సాధిస్తుందని మండల కన్వీనర్ యాతం పోతులయ్య అన్నారు. మాజీ మంత్రి పరిటాల సునీత ఆదేశాల మేరకు బాబు ష్యూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ" కార్యక్రమాన్ని గురువారం కొండపల్లి గ్రామంలో నిర్వహించారు. చంద్రబాబు ప్రకటించిన మినీ మేనిఫెస్టోను గ్రామంలోని ప్రజలకు వివరించారు. సూపర్ సిక్స్ పథకాల ద్వారా అన్ని వర్గాల వారు అభివృద్ధి చెందుతారని అన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి బానుకోట నరసింహ యాదవ్, క్లస్టర్ ఇంచార్జ్ పుజారి రాజా, కృష్ణ యాదవ్,బిబూత్ కన్వీనర్ రాము, కోనప్ప యాదవ్, బండి జయరాములు, అడపావెంకటస్వామి రెడ్డి, సాకే ముత్యాలు, సాకే శీతన్న, సనప రామాంజనేయులు, దయ్యాల రామలింగయ్య, బెల్లం మహదేవప్ప,యాతం శ్రీరాములు, గుంతపల్లి రమేష్,బానుకోట ఉమాపతి, ముక్తాపురం ప్రసాద్, తదితర నాయకులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర అనంతపురం/సత్యసాయి
www.visalaandra.com
కర్నూలు, శుక్రవారం 10,నవంబర్ 2023

పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు

విశాలాంధ్ర-రాప్తాడు: గ్రామాల్లో అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు మంజూరు అయ్యాయని ఎంపీపీ చిట్రెడ్డి జయలక్ష్మి, జెడ్పీటీసీ పసుపుల హేమావతి అన్నారు. ఆంధ్రప్రదేశ్ కు జగనే ఎందుకు కావాలి అనే కార్యక్రమాన్ని గొల్లపల్లి గ్రామంలో గురువారం ఎంపీడీఓ సాల్మన్ అధ్యక్షతన నిర్వహించారు. గ్రామసచివాలయంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల వివరాల బోర్డును ఆవిష్కరించారు. భవిష్యత్తులో కూడా అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు మంజూరు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ సి.మునివేలు, కన్వీనర్ జూటూరు శేఖర్, యూత్ కన్వీనర్ చిట్రెడ్డి సత్తిరెడ్డి, సర్పంచ్ హనుమంత రెడ్డి, పంచాయతీ కార్యదర్శి రఘుపతి, రామచంద్రారెడ్డి, డీలర్ మల్లికార్జున శ్రీనివాసులు, పసుపుల శేఖర్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

వివాహానికి ఆర్థిక సాయం

విశాలాంధ్ర-శింగనమల : శింగనమల నియోజకవర్గ ద్విసభ్య కమిటీ సభ్యులు ముంటి మడుగు కేశవరెడ్డి శింగనమల నియోజకవర్గం గార్లదిన్నె మండలం మర్తాడు గ్రామంఎస్సీ కాలనీలో నివాస ముంటున్న కొడవండ్ల వెంకటేష్ కుమార్తె లావణ్య వివాహానికి పదివేలు ఆర్థిక సహాయన్ని అందజేసిన పేదల పెన్నిధి బడుగు బలహీన వర్గాలకు ఆశాజ్యోతి శింగనమల నియోజకవర్గం ద్విసభ్య కమిటీ సభ్యుడు ముంటిమడుగు కేశవరెడ్డి మాట్లాడుతూ నిరుపేద కుటుంబాల వివాహాలకు ఆర్థిక సహాయం అందించడం ఎంతో సంతోషకరం వారి వైవాహిక జీవితం ఆనందంగా సుఖ సంతోషాలతో ఉండాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ బీసీ సెల్ అధ్యక్షులు ఆవుల కృష్ణయ్య ,అధికార ప్రతినిధి సుబ్బయ్య, మాజీ మండల కన్వీనర్ గోరకాటి వెంకటేష్ ,ఐటీడీపీ మండల అధ్యక్షుడు శ్రీధర్, క్లస్టర్ ఇంచార్జ్ శ్రీనివాసులు, యూనిట్ ఇంచార్జ్ వెంకటేష్, గ్రామ కమిటీ అధ్యక్షుడు సురేష్, మండల ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు బూడిద కృష్ణ, గౌరీ ఎల్లప్ప,వార్డ్ నెంబర్ రాము, రమేష్, బూత్ కన్వీనర్లు కార్యకర్తలు పాల్గొన్నారు.

కాంట్రాక్టు ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకోండి

విశాలాంధ్ర-అనంతపురం వైద్యం :ఎన్ టి ఈ పి - కాంట్రాక్టు నియామకాలు ప్రక్రియ మెడికల్ ఆఫీసర్ (డీటీసీ)-01, డిస్ట్రిక్ట్ ప్రోగ్రాము కోఆర్డినేటర్ -01, డిస్ట్రిక్ట్ డాట్స్ ప్లస్ టిబి హెచ్ ఐ వి సూపెర్వైసర్ - 01 డిస్ట్రిక్ట్ పీపీఎం . కోఆర్డినేటర్ -01, అకౌంటెంట్ -01 ప్రొవిజినల్ జనరల్ మెరిట్ లిస్టు ను ప్రభుత్వ వెబ్ సైట్ లో 09.08.2023 న వంచబడుతుంది. గొవట్ వెబ్సైట్ (డబ్ల్యూ డబ్ల్యూ డబ్ల్యు అనంతపురము .ఏపీ .గోవ్ .ఇన్) (డబ్ల్యూ డబ్ల్యూ డబ్ల్యూ అనంతపురము నిక్ ఇన్) పై కాంట్రాక్టు ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకున్న వారు ప్రొవిజనల్ జనరల్ మెంట్ లిస్టు ఏమైనా అభ్యంతరాలు ఉన్నచో కార్యాలయ పనిచేయు సమయములో నవంబరు 10, 14, 15 తేదిల వరకు జిల్లా క్షయ వ్యాధి నివారణ అధికారి అనుపమ జేమ్స్ అనంతపురము నందు సమర్పించవలసిందిగా కోరడమైనది.

డ్రైవర్లకు జీతాలను చెల్లించాలి

విశాలాంధ్ర-ధర్మవరం: స్థానిక మున్సిపాలిటీ పరిధిలో చెత్తను సేకరిస్తున్న క్లాత్ డ్రైవర్లకు గత నాలుగు నెలలుగా మునిసిపాలిటీ వారు జీతాలు ఇవ్వడం లేదని ఇదే విషయాన్ని కార్మికులు స్థానిక మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రాన్ని అందజేశారు. తదుపరి సిఐటియు ప్రధాన కార్యదర్శి అయుబ్ ఖాన్, సిపిఎం పట్టణ ప్రధాన కార్యదర్శి నామాల నాగార్జున, వెంకటస్వామి, మున్సిపల్ కార్మిక సంఘం అధ్యక్ష కార్యదర్శులు బాబు, చెన్నకేశవులు నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వం రూ.18,500 నా జీతాన్ని డ్రైవర్లకు ప్రకటించగా ఏజెన్సీ వాళ్ళు ఇస్తున్నది కేవలం 10000 రూపాయలు మాత్రమేనని తెలిపారు. నాలుగైదు నెలలుగా ఒకసారి ఇస్తే వాళ్ళ జీవితాలు ఎలా గడుస్తాయని ప్రశ్నించారు. అధికారులు కౌన్సిల్ సభ్యులు ఒక్కసారి కార్మికుల పరిస్థితి అర్థం చేసుకొని, సమస్యలు పరిష్కరించే విధంగా వెంటనే చర్యలు చేపట్టాలని తెలిపారు. ఇకనుంచి ప్రతి నెల జీవో నెంబర్ ఏడు ప్రకారం డ్రైవర్లకు రూ.18,500 వేతనం కచ్చితంగా అమలు చేయాలని, కార్మికులందరికీ కూడా శాశ్వత ఉద్యోగాలుగా గుర్తించి, ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. అంతేకాకుండా ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందించాలని కార్మికులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని వారు తెలిపారు. కార్మికుల వేతనాలు జీతాలు అడిగితే కమిషనర్ నిర్లక్ష్య సమాజం ఇవ్వడం సమంజసం కాదని తెలిపారు.ఈ కార్యక్రమంలో పుల్లన్న, ప్రసాదు, వెంకటకృష్ణ, హరినాథ్, పెద్దన్న, సుబ్రహ్మణ్యం, శ్రీనివాసులు పాల్గొన్నారు.

టీడీపీ మినీ మేనిఫెస్టోతో అన్ని వర్గాల అభివృద్ధి

విశాలాంధ్ర-ముదిగుబ్బ: టిడిపి అధినేత మాజీ సీఎం చంద్రబాబు నాయుడు ప్రకటించిన మినీ మేనిఫెస్టో, అన్ని వర్గాల అభివృద్ధి చెందుతాయి అని టిడిపి క్లస్టర్ ఇంచార్జ్ తుమ్మల మనోహర్ అన్నారు. ధర్మవరం నియోజకవర్గం ఇంచార్జ్ పరిటాల శ్రీరామ్ ఆదేశాల మేరకు ముదిగుబ్బ మండలంలోని సంకేపల్లి వంచాయతీ,ఎస్ బ్రాహ్మణపల్లి 51వ వార్డు నందు, బాబు షూరిటీ... భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించి, సూపర్ సిక్స్ పథకాల గురించి కరపత్రాల ద్వారా ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ తుమ్మల మనోహర్,బూత్ ఇన్చార్జులు కూచు చంద్రశేఖర్,జి. జయప్రకాష్, మనోహర్,నరేంద్ర,కే.సుధాకర్, కే. వెంకట నాయుడు, ఎం.నారాయణస్వామి, జి.నాయుడు, జి. సుధాకర్,అశోక్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా ఆరోగ్యమే టీడీపీ ధ్యేయం



విశాలాంధ్ర-చిలమత్తూర్ రూరల్: చిలమత్తూరు మండలం దేమకేతేపల్లి వంచాయతీ యగ్ని శెట్టిపల్లి గ్రామంలో గురువారం నందమూరి బాలయ్య ఆదేశాల మేరకు ఆరోగ్య రథం ద్వారా ప్రజా ఆరోగ్యమే ధ్యేయంగా ప్రజలకు ఆరోగ్య పరీక్షలు చేసి వారికి మందులు పంపిణీ చేయడం జరిగినది, ఈ సందర్భంగా భవిష్యత్తు గ్యారెంటీ బాబు షూరిటీ కార్యక్రమం ఇంటింటికి తిరిగి ప్రజలకు తెలియజేశారు ఈ కార్యక్రమంలో 10వ క్లస్టర్ ఇంచార్జ్ నందీశప్ప, తెలుగు యువత మల్లికార్జున, ఆటో రామంజి, గోపి స్వామి, సత్యనారాయణ, రంగస్వామి, శ్రీనివాసరెడ్డి, శ్రీనివాసులు, మొదలగు కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

టీడీపీ సూపర్ సిక్స్ పథకాలు భేష్

విశాలాంధ్ర- అనంతపురం రూరల్: అనంతపురం అర్బన్ మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్ చౌదరి ఆదేశాల మేరకు నగరంలోని 28, 14, 42, 12, 40 డివిజన్ లలో గురువారం అర్బన్ టిడిపి శ్రేణులు ఇంటింటికి తిరుగుతూ టీడీపీ అధినేత చంద్రబాబు ప్రకటించిన మినీ మేనిఫెస్టోలోని సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరించారు. టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తామని క్లస్టర్ ఇంచార్జులు డిష్ నాగరాజు, గుర్రం నాగభూషణ, యూనిట్ ఇంచార్జ్ దలవాయి రమాదేవి అన్నారు.కార్యక్రమంలో పరిశీలకులు సురేంద్ర, జేయం భాష, లక్ష్మీనరసింహులు, రామాంజనేయులు, మనోహర్, పావురాల శేఖర్, కృష్ణవేణి, వెంకటలక్ష్మి, వరలక్ష్మి, అశోక్, అశ్విని, రజిని, రామాంజనేయులు, నల్లప్ప, హరిబాబు, రంగనాథ్, దలవాయి వెంకటేష్, కవిత, మహేశ్వరి, కృష్ణ నాయక్, శ్రీనివాస్ చౌదరి గుజ్జల రవికుమార్, వెంకటేశ్వర చౌదరి, భూపతి, సీవా నాయక్, నారాయణస్వామి తదితరులు పాల్గొన్నారు.

జగన్ తోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం

విశాలాంధ్ర-ఉరవకొండ: ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డితోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని విడపనకల్ ఎంపిపి కరణం పుష్పావతి భీమ్ రెడ్డి,జెడ్పిటిసి హనుమంతు,జేసీఎస్ మండల కన్వీనర్ భరత్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం విడపనకల్లు మండలం పాల్తూరు గ్రామ సచివాలయం-1లో ఆంధ్రప్రదేశ్ కు జగనన్నే ఎందుకు కావాలి కార్యక్రమం నిర్వహించారు.ముందుగా సచివాలయ ఆవరణలో పథకాలు లబ్ధి పొందిన వారి వివరాలును తెలియజేసే బోర్డును ఆవిష్కరించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ నవరత్నాలు పథకాలు ద్వారా రాష్ట్రంలో అభివృద్ధికి బాటలు వేశారన్నారు. ప్రతి కుటుంబం వ్యక్తిగత అభివృద్ధి సాధించే విధంగా సంక్షేమ పథకాలను అందించి వారి అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.అందులో భాగంగా పాల్తూరు పరిధిలో ఉన్న 3సచివాలయాలకు ప్రత్యక్ష మరియు పరోక్ష నగదు బదిలీ పథకం ద్వారా దాదాపు రూ,65.70 కోట్లు ప్రజలకు లబ్ధి చేకూరిందని వివరించారు.పాల్తూరు పంచాయతీ పరిధిలోనే నగదు రూపంలో రూ.44.44 కోట్లు లబ్ధిదారుల అకౌంట్లోకి జమ చేయడం జరిగిందని. తెలిపారు రానున్న రోజుల్లో లబ్ధిదారులు అందరు కూడా ఆలోచించంచి మేలు చేసే ప్రభుత్వాన్ని ఆదరించాలని కోరారు.జగనన్న ఇచ్చిన హామీలతో పాటు ఇవ్వని హామీలను కూడా అమలు చేసి చూపిస్తున్నారని ప్రజలందరు గమనించి ఆంధ్రప్రదేశ్ ఇంకా అభివృద్ధి చెందాలంటే,మనందరి కుటుంబాలు బాగుపడాలంటే జగనన్నకు,ఉరవకొండ నియోజకవర్గంలో విశ్వన్నకు తోడుగా,అండగా రానున్న సార్వత్రిక ఎన్నికలలో గెలిపించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు.ఈ కార్యక్రమంలో ఈవోపీఆర్డి సత్యబాబు,ఎంపీటీసీలు దాసరి వెంకటేష్,శివగౌడ్,సచివాలయ కన్వీనర్ డిష్ వెంకటేష్,సొసైటీ చైర్మన్ శ్రీరాములు,ఎంఎల్ఓ కుల్లాయి స్వామి,పంచాయతీ కార్యదర్శి రామకృష్ణ,గాజుల మల్లాపురం శంకర్ గౌడ్,నల్ల సుంకన్న,గంగప్ప,కుడితిని రాము,సునీల్ రెడ్డి గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

ఉచిత గ్యాస్ ను సద్వినియోగం చేసుకోండి

విశాలాంధ్ర-కొత్తచెరువు: ప్రశాంతి గ్యాస్ ఏజెన్సీ ఆధ్వర్యం లో ప్రధానమంత్రి ఉజ్వల యోజన వథకం కింద ఉచితంగా లబ్ధిదారులకు గ్యాస్ కనెక్షన్లు అందించడం జరుగుతున్నదని వీటిని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని, జిల్లా ఫైర్ అధికారి నాగరాజు నాయక్ తెలిపారు, కొత్తచెరువు లోనే తాహసిల్దార్ కార్యాలయం వద్ద గురువారం సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలానికి 150 కనెక్షన్లు ఉచితంగా మంజూరు కావడంతో వాటిని లభిదారులకు పంపిణీ చేస్తున్నామన్నారు ,గతంలో గ్యాస్ కనెక్షన్ కావాలంటే ఎంతో ఇబ్బంది ఉండేదని ఇప్పుడు అర్హులైన లబ్ధిదారులు పంపిణీ చేస్తున్నామన్నారు. మహిళలకు గ్యాస్ ను వాడకంపై ఫైర్ సిబ్బంది వారికి అవగాహన కల్పించారు. ఎలా ఆర్పాలో ప్రయోగాత్మకంగా చూపించారు. లీకేజ్ అయినప్పుడు రెగ్యులేటర్ వాచర్లను మార్చుకోవాలని తెలిపారు, ప్రమాదాలు జరగకుండా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అనంతరం గ్యాస్ కనెక్షన్లను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తాహసిల్దార్ రామాంజనేయరెడ్డి, ప్రశాంతి, గ్యాస్ నిర్వాహకులు పీవీ సూర్యనారాయణ, పివి రాజీవ్ దేవ్, డిప్యూటీ తాహసిల్దార్ స్వాతి, సి ఎస్ డి టి రమేష్, ఎస్సై సురేష్ బాబు, వైసిపి మండల కన్వీనర్ జగన్మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ముందడుగు ప్రజల్లో అనూహ్యస్పందన

విశాలాంధ్ర-రొళ్ల: మాజీ మంత్రి మాజీ ఏపీపీసీసీ అధ్యక్షులు సిడబ్ల్యుసి సభ్యులు డాక్టర్ నీలకంఠాపురం రఘువీరారెడ్డి సలహాలు సూచనలు సహకారంతో చేపట్టిన ప్రజల ఆశీస్సుల కోసం కాంగ్రెస్ ముందడుగు కార్యక్రమానికి ప్రజల నుండి అనూహ్య స్పందన వస్తున్నట్లు సత్యసాయి జిల్లా అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే కె.సుధాకర్ పేర్కొన్నారు. మండలంలోని గుడ్డుగురికి రత్నగిరి పంచాయతీలోని గ్రామాలలో గురువారం ప్రజల ఆశీస్సుల కోసం కాంగ్రెస్ ముందడుగు కార్యక్రమాన్ని మండల అధ్యక్షుడు డాక్టర్ గౌడప్ప ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాజీ మంత్రి నీలకంఠాపురం రఘువీరారెడ్డి నేతత్వంలో మడకశిర నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధిని ప్రజలకు పూర్తిగా వివరించారు. 2024 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటు ద్వారా మిమ్మల్ని ఆశీర్వదించి ఎమ్మెల్యేగా గెలిపించుకుంటామని కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అభిమానులు భరోసా ఇచ్చారు. రఘువీరారెడ్డి అన్ని గ్రామాల్లో త్వరలోనే పర్యటిస్తారని అందుకోసమే ప్రజల ఆశీస్సుల కోసం ముందడుగు కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని మాజీ ఎమ్మెల్యే సుధాకర్ తెలిపారు. దేశంలో 28 పార్టీలు ఇండియా కూటమిగా జతకట్టి రానున్న ఎన్నికల్లో బిజెపిని మట్టి కరిపించడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని, భారతదేశ భావి ప్రధానిగా రాహుల్ గాంధీ నాయకత్వం చాలా అవసరమని, ప్రధానమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే రాష్ట్రానికి ప్రత్యేక హోదా పైన తొలి సంతకం చేస్తారన్నారు. అదేవిధంగా విభజన చట్టంలో ఉన్న హామీలను నెరవేర్చాలంటే కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని దేశంలో కాంగ్రెస్ పార్టీ అధికారం రాగానే కేంద్ర క్యాబినెట్లో రఘువీరారెడ్డికి మంత్రి పదవి కట్టబడతారన్నారు. నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందుతుందని, అందుకోసం కాంగ్రెస్ పార్టీకి ఒక్క అవకాశం ఇవ్వాలని సుధాకర్ కోరారు.మడకశిర నియోజకవర్గం లో అన్ని విధాలుగా అభివృద్ధి చెందిందంటే అది రఘువీరారెడ్డి గారికి మాత్రమే సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు డాక్టర్ గౌడప్ప, కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ అధ్యక్షుడు అన్వర్, కాంగ్రెస్ పార్టీ మహిళా మండల అధ్యక్షురాలు డి.ఆర్ జ్యోతి, మాజీ సర్పంచ్ నాగరాజు, నాయకులు గంగారామ్, పాండురంగారెడ్డి, జగన్నాథ్, రంగారెడ్డి, సతీష్ పాల్గొన్నారు.

బాబుతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం

విశాలాంధ్ర-కొత్తచెరువు: మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి తెలిపారు, కొత్త చెరువులోని ఎస్సీ కాలనీలో గురువారం సాయంకాలం బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ అనే కార్యక్రమాన్ని నిర్వహించారు, కాలనీలో ఇంటింటా తిరిగి తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత అందించబోయే పథకాల గురించి వారికి వివరించి బాండ్లని వారికి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి రాష్ట్రంలో అభివృద్ధి నిలిచిపోయిందన్నారు టిడిపి వారి పైన కేసులు పెట్టి వారిని ఇబ్బందులకు గురి చేయడమే పనిగా పెట్టుకున్నరన్నారు తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే మహిళలకు నెలకు 1500 రూపాయలు అమ్మకు వందనం కింద సంవత్సరానికి 15 వేల రూపాయలు రైతులకు పెట్టుబడి నిధి కింద 20 వేల రూపాయలు మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం నిరుద్యోగ యువతకి నెలకు 3000 రూపాయల నిరుద్యోగ భృతి ఇలాంటివి మరెన్నో సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తామన్నారు కావున రాబోయే ఎన్నికల్లో టిడిపికి ఓటు వేసి చంద్రబాబు నాయుడు ని ముఖ్యమంత్రిని చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి ఎస్ శ్రీనివాసులు,జిల్లా కార్యదర్శి సామకోటి ఆదినారాయణ,మండల కన్వీనర్ రామకృష్ణ,టౌన్ కన్వీనర్ వలిపి శ్రీనివాసులు ,టిడిపి నాయకులు రిటైర్డ్ టీచర్ నాగేంద్ర ప్రసాద్,గాజుల చంద్రమోహన్,బోయ రాజు,పెద్దన్న, శివకృష్ణ సయ్యద్ భాష,చంద్ర,నాగేంద్ర,ఎల్లమ్మ,నాగమణి, పాల్గొన్నారు.

బిజెపి ప్రజా వ్యతిరేక విధానాలను తరిమి కొడదాం

విశాలాంధ్ర-మడకశిర: కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా కార్మిక వ్యతిరేక విధానాలను తరిమికొడదామని సిపిఎం జిల్లా కార్యదర్శి ఇంతియాజ్ పేర్కొన్నారు. మడకశిర పట్టణంలోని గురువారం సిపిఎం జిల్లా కార్యదర్శి ఇంతియాజ్ ఆధ్వర్యంలో విజయవాడలో నిర్వహించే ప్రజా రక్షణ బేరి బహిరంగ సభ పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి ఇంతియాజ్ మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా కార్మిక వ్యతిరేకంగా మన రాష్ట్రంలోని అధికార వైయస్సార్సీపి ప్రతిపక్షం పార్టీ టిడిపి జనసేన పార్టీలు బిజెపి పార్టీ విధానాలకు మద్దతు తెలుపుతున్నాయన్నారు. రాష్ట్రానికి ద్రోహం చేసిన మతోన్మాద బీజేపీని ఓడించి బిజెపికి పార్టీలను వ్యతిరేకించాలని రాష్ట్రప్రభుత్వం ప్రజా వ్యతిరేక నిర్బంధ విధానాలపై పోరాటం చేయడానికి సిద్ధమవుతున్నట్టు తెలిపారు. 20204 నుండి చట్టసభల్లో మహిళ రిజర్వేషన్లు మహిళా రక్షణ అభివృద్ధికి కమిషన్ మద్యపానం పై నియంత్రణ డ్రగ్స్ నిర్మూలన జరగాలన్నారు. అంతేకాకుండా సామాజిక న్యాయం ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్లు కులగణన వివక్ష పై కఠిన చర్యలు సబ్ ప్లాన్ అమలు దళితులకు రక్షణ జస్టిస్ పున్నయ్య కమిటీ సిపార్సుల అమలు చేసి డప్పు చర్మ కళాకారులందరికి పెన్షన్లు డిమాండ్ చేశారు. ఈ రకమైన రాజకీయ విధానాలు చేస్తున్న పార్టీలకు బుద్ధి చెప్పాలని ప్రజా సమస్యల అజెండా కోసం సిపిఎం పార్టీ ఈనెల 15వ తేదీన విజయవాడలో ప్రజా రక్షణ బేరి బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి ఇంతియాజ్ సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు లక్ష్మీనారాయణ సిఐటియు జిల్లా కోశాధికారి సాంబశివ సిపిఎం డివిజన్ కార్యదర్శి రామాంజనేయులు స్థానిక నాయకులు నాగరాజు యోగానంద మల్లేష్ పాల్గొన్నారు.

జగన్ చిత్రపటానికి పాలాభిషేకం

ఎమ్మెల్యే మాలగుండ్లను సత్కరించిన జర్నలిస్టులు

విశాలాంధ్ర-గోరంట్ల: ప్రజలకు, ప్రభుత్వానికి వారధిలా పని చేస్తున్న జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల పంపిణీకి సంబంధించి మంత్రి వర్గం కేబినెట్ ఆమోదం తెలపడంపై పెనుకొండ ఎమ్మెల్యే మాల గుండ్ల శంకర నారాయణ హర్షం వ్యక్తం చేశారు. ప్రతి జర్నలిస్టుకు మూడు సెంట్లు స్థలం ఇవ్వాలని కేబినెట్ నిర్ణయించిందన్నారు. సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మాట ఇస్తే కచ్చితంగా చేతల్లో చూపుతారన్నారు. ఎన్నికల హామీని నిలబెట్టుకుని జర్నలిస్టులకు స్థలాలు ఇవ్వడం ఆనందకరమన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి చిత్రపటానికి గోరంట్ల మండలంలోని జర్నలిస్టులు పాలాభిషేకం నిర్వహించారు, జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల పంపిణీకి రాష్ట్ర కేబినెట్ ఆమోదించడంపై గోరంట్ల లోని పాత్రికేయులందరూ హర్షం వ్యక్తం చేశారు. అలాగే జర్నలిస్టులు కలిసి ఎమ్మెల్యే మాల గుండ్లను పూలమాలలు, దుస్సాలువలతో ఘనంగా సన్మానించారు.ప్రభుత్వం జర్నలిస్టుల సంక్షేమం కోసం చర్యలు తీసుకోవడం పట్ల యావత్ జర్నలిస్టు సోదరులు రుణపడి ఉంటారన్నారు.

రాజకీయాలకు అతీతంగా సంక్షేమ పథకాలు

విశాలాంధ్ర-ఉరవకొండ: కుల మతాలు రాజకీయాలకి అతీతంగా అర్హులందరికీ కూడా సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి గడప గడపకు సంక్షేమ ఫలాలను చేరవేస్తున్నారని అనంతపురం ఎంపీ తలారి రంగయ్య, మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి, అన్నారు. వజ్రకరూరు మండలంలోని కొనకొండ్ల పంచాయతీలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు.అనంతరం ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. ప్రజల సమస్యలను తెలుసుకుని పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో సంక్షేమ పథకాలు అమలవుతున్నాయన్నారు.ఎన్నికల హామీలను నెరవేర్చిన ఘనత సీఎం వైఎస్ జగన్‌కే దక్కుతుందన్నారు. రాష్ట్రంలో విద్య, వైద్య రంగాలకు సీఎం అధిక ప్రాధాన్యం ఇస్తున్నారని తెలిపారు. గత ప్రభుత్వం ఆరోగ్యశ్రీ సేవలను నిర్లక్ష్యం చేయగా వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఆరోగ్యశ్రీ సేవలను మరింత మెరుగుపరిచారన్నారు. నాడు-నేడు ద్వారా ప్రభుత్వ ఆస్పత్రులను అభివృద్ధి చేస్తున్నారని వివరించారు. ప్రస్తుతం రాష్ట్ర ప్రజలందరికీ ఆరోగ్య భరోసా కల్పించే లక్ష్యంతో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రారంభించి ప్రజలకు ఇంటి వద్దే స్పెషలిస్ట్ వైద్యులతో సేవలు అందిస్తున్నారని వివరించారు. రాష్ట్రాభివృద్ధి, సంక్షేమమే ముందుకు సాగుతున్న సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని రాబోయే ఎన్నికల్లో ఆశీర్వదించాలని ఎంపీ రంగయ్య, మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర్ రెడ్డి కోరారు.ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి పార్టీకి చెందిన ప్రజాప్రతినిధులు నాయకులు అధికారులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజారక్షణభేరి గోడ పత్రికలు విడుదల

విశాలాంధ్ర-కూడేరు: ఈనెల 15 న విజయవాడలో జరిగే ప్రజారక్షణభేరి బహిరంగ సభ ను విజయవంతం చేయాలని వాల్ పోస్టర్లను గురువారం కూడేరు సిపిఎం ఆఫీసు నందు విడుదల చేయడమైనది. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఎం. కృష్ణమూర్తి మాట్లాడుతూ అసమానతలు లేని అభివృద్ధి కోసం రాష్ట్రవ్యాప్తంగా సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో బస్సు జాతాలు నిర్వహించి ఈనెల 15వ తేదీన ముగింపు సందర్భంగా భారీ బహిరంగ సభ ప్రజారక్షణ బేరి నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ బహిరంగ సభకు సిపిఎం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ సీతారాం ఏచూరి, పోలిట్ బ్యూరో సభ్యులు కామ్రేడ్ బి వి రాఘవులు, సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి బి శ్రీనివాసరావు, ఇతర ముఖ్యమైన నాయకులందరూ పాల్గొని ప్రసంగిస్తారు అన్నారు. ప్రధానంగా రాష్ట్రంలో వెనుకబడిన అనంతపురం జిల్లా కు ప్రత్యేక నిధులు కేటాయించి పరిశ్రమలు స్థాపించి ఉద్యోగ అవకాశాలు కల్పించాలన్నారు. విద్య, వైద్యం అందుబాటులో ఉంచాలన్నారు. ఈ బహిరంగ సభ జరుగుతుందన్నారు. కావున కూడేరు మండలంలోని రైతులు, వ్యవసాయ కార్మికులు ఉపాధి హామీ కూలీలు చేతి వృత్తిదారులు చిన్న సన్నకారు రైతులు మహిళలు విద్యార్థులు నిరుద్యోగులు అందరూ పాల్గొని బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి వెంకటేషులు, సహాయ కార్యదర్శి కరీం, సీనియర్ నాయకులు వీరభద్రప్ప,మండల నాయకులు మధు సూరి శీన పాల్గొన్నారు.

జాతీయ లోక్ అదాలత్ అవతరణ దినోత్సవం

విశాలాంధ్ర-పెనుకొండ: పెనుకొండ కోర్టు ప్రాంగణం నందు గురువారం జాతీయ లోక్ అదాలత్ అవతరణ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. లోక్ అదాలత్ వలన కక్షిదారులకు రాజీమార్గమే రాజు మార్గమని తెలుపుతూ కోర్టు ప్రాంగణంలో ఏర్పాటు చేసినటువంటి సమావేశంలో సీనియర్ సివిల్ జడ్జి శంకర్రావు, జూనియర్ సివిల్ జడ్జి ముజీబ్ ఫసల సయ్యద్, బార్ అసోసియేషన్ అధ్యక్షులు నాగరాజు, మాట్లాడుతూ కక్షి దారులు రాజీ మార్గం లో వెళితే డబ్బులు వృధా కావు సమయం వృధా కాకుండా ఉచిత ఫీజులు తో పరిష్కారం చేసుకోవచ్చును.రాజి కోరుకుంటే కోర్టు ఫీజులు తిరిగి వెనక్కి పొందే అవకాశం ఉందని, బీద వారికి ఉచితంగా న్యాయ సహాయం అందించడం లోక్ అదాలత్ ప్రధాన ఉద్దేశం అని, కావున కేసులు ఉన్నవారు ప్రధానంగా రాజీ మార్గంలో వెళితే చాలా ఉపయోగ ఉంటుందని రాజీ మార్గము రాజ మార్గంగా ఉంటుందని ప్రజలకు వివరించారు.లోక్ అదాలత్ వలన చాలా కేసులు రాజీమార్గంలో వెళ్తున్నాయని లోక్ అదాలత్ ఏర్పడటం వలన చాలా కేసులు పరిష్కారం అవ్వటం వలన ప్రజలు మనశ్శాంతితో ప్రశాంతంగా జీవించడానికి అవకాశం ఉందని కోర్టు కేసుల వలన చాలా కుటుంబాలు త్వరితగతిన కేసులు పరిష్కారం కాక అనేకమంది ఇబ్బందులు పడుతున్న తరుణంలో లోక్ అదాలత్ వలన కేసులు పరిష్కారము చేసుకుని ప్రశాంతంగా జీవించటానికి అవకాశం ఉందని తెలిపారు. 09.12.2023 తేదీన మెగా లోక్ అదాలత్ కోర్టు అవరణలోనిర్వహిస్తున్నామని, అందరూ ఆ అవకాశాన్ని సద్వినియోగంచేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏజీపీ భాస్కర్ రెడ్డి, సీనియర్ న్యాయవాది శివశర్మ, మహిళా న్యాయవాది రమా పావని పాల్గొన్నారు.

జగనే ఎందుకు కావాలి

విశాలాంధ్ర-ముదిగుబ్బ: మండల కేంద్రంలోని ఒకటవ సచివాలయం నందు, ఈ రాష్ట్రానికి జగనే మళ్లీ ఎందుకు కావాలి కార్యక్రమం ముదిగుబ్బ వైసిపి మండల నాయకులు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మండల నాయకులు గొడ్డు మరి ఆదినారాయణ యాదవ్,సివినారా యణరెడ్డి, ఇందుకూరు నారాయణరెడ్డిలు మాట్లాడుతూ,వైసిపి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అన్ని వర్గాల వారికి సంక్షేమ పథకాలను అందజేసి ఇటు రాష్ట్ర అభివృద్ధిని మెరుగుపరుస్తూనే అటు సంక్షేమంపై దృష్టి పెట్టిన ఘనత వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వానిదేనని పేర్కొన్నారు. అదే విధంగా మండల కేంద్రంలో మొదటి సచివాలయానికి సంక్షేమ పథకాల ద్వారా20 కోట్ల పైబడి పేద ప్రజల ఖాతాల్లోకి చేరాయి అన్నారు, మరి రాష్ట్ర వ్యాప్తంగా పూర్తి పారదర్శక పాలనతో ఎలాంటి అవినీతికి ఆస్కారం లేకుండా, లక్షల కోట్ల రూపాయలు పేద ప్రజల ఖాతాల్లో చేరాయని అన్నారు కావున ఇటువంటి ముఖ్యమంత్రి మన రాష్ట్రానికి,అదేవిధంగా మన ధర్మవరానికి మన కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి ఎమ్మెల్యేగా, మళ్లీ కావాలని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గొడ్డు మరి ఆదినారాయణ యాదవ్, మండల కన్వీనర్ సివి నారాయణరెడ్డి, మండల సీనియర్ నాయకులు ఇందుకూరు నారాయణరెడ్డి, సర్పంచు లక్ష్మీదేవి చెంద్రాయుడు, ఉప సర్పంచ్ లోకేశ్వర్ రెడ్డి, సచివాలయాల మండల కన్వీనర్ మల్ల గుండ్ల భాస్కర్, జడ్పీటీసీ, వైస్ ఎంపీపీ లు,ఎంపీటీసీలు, మండల అధికారులు, సచివాలయం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛ దీపావళి పై ర్యాలీ

విశాలాంధ్ర-లేపాక్షి: భారతీయ పురాతత్వ సర్వేక్షణ, అమరావతి మండలం ఆధ్వర్యంలో స్వచ్ఛ దివాలి శుభ దివాలి కార్యక్రమంలో శుక్రవారం ర్యాలీ నిర్వహించారు. ఈ రాలీ నంది విగ్రహం నుండి వీరభద్రస్వామి దేవాలయం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక పురావస్తు శాఖ ఎంటీయస్ కే. మహేష్ మాట్లాడుతు దీపావళి అంటే దీపాల పండగ కానీ శబ్దాల పండుగ కాదన్నారు. పర్యావరణ హితమైన ఉత్పత్తులు మాత్రమే వినియోగించాలన్నారు. ఒక్కసారి మాత్రమే వాడి పడివేసే ప్లాస్టిక్కి దూరంగా వుండాలన్నారు. పరిశుభ్రమమైన. హరిత దీపావళిని జరుపుకోవాలన్నారు. అనంతరం స్వచ్ఛ దీవాలిపై ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో విఆర్ఓలు వెంకటగిరిధర్,రమేష్, ప్రధానోపాధ్యాయుడు రామాంజినాయక్ పాల్గొన్నారు.

ఉపాధ్యాయ వ్యతిరేక ఉత్తర్వులు ఉపసంహరించాలి

విశాలాంధ్ర-ఓడిసి రూరల్: సీనియర్ ఉపాధ్యాయుల పదోన్నతులను దెబ్బతీసే జీఓ. నెం. 282 తక్షణం ఉపసంహరించుకోవాలని డిటియఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి గౌస్ లాజమ్, షర్ఫోద్దీన్ కొండకమర్ల గ్రామంలో జరిగిన విలేకరుల సమావేశంలో తెలిపారు. అర్హులైన వారు లేరని మరో 3 లేదా 4 సంవత్సరాలకు గానీ లభించరనే సాకుతో, అర్హతలు లేకుండా డి.ఇ.ఓ, డి.వై.ఈ.ఓ పోస్టులు విద్యాశాఖ మినిస్టీరియల్ సిబ్బందితో నింపుకొని ఉపాధ్యాయులకు తీవ్ర నష్టం కలింగిచే విధంగా కుట్రపూరితంగా జి.ఓ విడుదల చేశారని వారు ఆరోపించారు. గతంలో డి.వై.ఇ.ఓ పోస్టులను అసిస్టెంట్ డైరెక్టర్లతో నింపి ఉపాధ్యాయులకు పదోన్నతులు అన్యాయం జరుగుతుందన్నారు. జాబ్ చార్టో సమానంగా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని డీటియఫ్ జిల్లా అధ్యక్షులు గౌస్ లాజమ్ , జిల్లా ప్రధాన కార్యదర్శి షర్ఫోద్దీన్, మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు నరసింహులు, సోమశేఖర్ నాయక్ తెలిపారు.